ఇటు నీరు.. అటు బీడు!



అల్లవరం మండలం బెండమూర్లంకలో సాగు నీరందక బీటలు వారిన భూములు



శింగరాయపాలెం కాల్వలో స్వల్పంగా ఉన్న నీరు

- పుష్కలంగా నీరున్నా.. ఖరీఫ్ సేద్యానికి సాగునీరెక్కడ?
- ఇరిగేషన్ అధికారుల నిర్వాకంతో బీటలు వారుతున్న భూములు
- కోనసీమలో పలుచోట్ల నేటికీ కాల్వలకు విడుదల కాని నీరు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులపై రైతుల ఆగ్రహం
- సాగు నీరందించాలి : రైతు నేత

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

గోదావరి నదులకు వరదలు వచ్చి లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతుంటే మరోవైపు ఇప్పటికీ కాల్వలకు సాగునీరు అందక అన్నదాతలు విలవిల్లాడిపోతున్నారు. దీనికితోడు వర్షాభావ పరిస్థితులు కారణంగా కోనసీమ జిల్లాలో రైతులు నారుమడులు, నాట్లు వేసేందుకు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. జలవనరులశాఖ అధికారులు బాధ్యతారాహిత్యం, రైతు సమస్యల పట్ల ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య ధోరణితో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయంలోనే రైతులు సాగునీటి ఎద్దడిని ఎదుర్కొవలసిన పరిస్థితులు ఉత్పన్నం కావడం వారిని కలవరపాటుకు గురిచేస్తోంది. ఇన్‌చార్జుల ఏలుబడిలో జలవనరులశాఖ అధికారుల పనితీరు అధ్వానంగా మారడంతో రైతులకు పుష్కలంగా నీరు ఉన్నా సాగునీరు అందక సాగు భూములు బీటలు వారే పరిస్థితులు నెలకొన్నాయి. కోనసీమ జిల్లాలో పలు ప్రాంతాల్లో కాల్వ శివారు భూములతో పాటు వివిధ కాల్వల్లో నీటిమట్టాలు రైతులు ఆశించిన మేరకు సరఫరా చేయకపోవడం వల్ల నారుమడులు, నాట్లు వేసేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. కొన్నిచోట్ల బోర్లపై వ్యవసాయం చేసుకునే పరిస్థితులు కోనసీమలో ఉత్పన్నం అయ్యాయి. ముఖ్యంగా అమలాపురం మండలంలోని చిందాడగరువు కాల్వకు నిన్నటి వరకు నీటిని సరఫరా చేయనప్పటికీ రైతు నాయకుల ఒత్తిడితో మంగళవారం విడుదల చేయడంతో చెత్తాచెదారాలతో ప్రవాహం ముందుకు సాగని పరిస్థితి. పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయకపోవడం వల్ల ఆ కాల్వను ఆనుకుని ఉన్న భూముల్లో సేద్యం చేయడం ఇబ్బందికరంగా మారింది. ప్రధానంగా అల్లవరం మండలం బెండమూర్లంక, ఓడలరేవు శివారు ప్రాంత భూములకు సాగునీరు అందక వందల ఎకరాల భూములు, నాట్లు వేసిన పొలాలు, బీడులుగా మారాయి. తుమ్మలపల్లి, బెండమూర్లంక గ్రామాల్లో సాగునీరు లేక ఆ ప్రాంత ఆయకట్టు నెరలు తీసింది. అదేవిధంగా ఐ.పోలవరం మండలం కొమరగిరి, మంగావారిపాలెం గ్రామాల్లో సుమారు 200 ఎకరాల సాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. కాట్రేనికోన మండలం ఉప్పూడి పంటకాల్వపై ఉన్న 350 ఎకరాలకుపైగా సాగునీరు లేక వరిచేలల్లో దమ్ములు నిలిచిపోయాయి. ఉప్పలగుప్తం మండలం దేవరపల్లి ఉంచి విలసవిల్లి వరకు ఉండే కెనాల్‌లో పెద్దగా నీరు లేకపోవడంతో ఆ సమీప గ్రామాల ఆయకట్టుదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. అదేవిధంగా అమలాపురం పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం పక్కనే ఉన్న ప్రధాన పంట కాల్వలో చెత్తా, చెదారం, మురికినీరు తప్ప సాగు కోసం రైతులకు అవసరమయ్యే నీరు లేక వెలవెలబోతోంది. అలాగే బెండా కెనాల్‌లో ఎక్కడికక్కడే నీటి మళ్లింపు అడ్డగింపుల వల్ల శివారు ప్రాంత భూములకు సాగునీరు అందడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక కపిలేశ్వరం మండలం కోరుమిల్లి పంటకాల్వపై ఉన్న నాగుల చెరువు పరిధిలో ఆయకట్టు భూములకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా చెప్పుకుంటూపోతే జిల్లావ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో సాగు నీరు అందని పరిస్థితులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎదుర్కొంటున్నారు. గోదావరిలో నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ జలవనరుల శాఖ అధికారుల సమన్వయ లోపం వల్ల ఆయకట్టుదారులకు అవసరమైన సాగునీరు అందించలేకపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సాగునీటిని సక్రమంగా అందించండి..

ఇరిగేషన్ అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా ఉంది. అమలాపురంలో డీఈ, ఏఈలు ఇన్‌చార్జులు ఉండడం వల్ల రైతుల అవసరాలను గుర్తించడంలో, వారికి అవసరమైన సాగునీరు సరఫరా చేయడంలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఖరీఫ్ సీజన్‌లోనే ఈ పరిస్థితి ఉంటే.. ఇక రబీ సీజన్‌లో రైతుల పరిస్థితి ఏంటి..

- మట్టా మహాలక్ష్మిప్రభాకర్, జిల్లా తెలుగు రైతు సంఘ అధ్యక్షుడు

రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

- జిల్లాలో 45 వేల ఎకరాల్లో నాట్లు పూర్తి
- అందుబాటులో 26 వేల టన్నుల ఎరువులు
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి బోసుబాబు



నాగుల్లంకలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి

పి.గన్నవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత కాలానికి అనుగుణంగా ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వి.బోసుబాబు రైతులకు సూచించారు. నాగుల్లంకలో జరిగిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయశాఖ అధికారులు సూచనలు పాటించి పంటపొలాలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ముందుగా నాట్లు పూర్తిచేసిన పంటలు సకాలంలో రైతులకు పంట చేతికిరావడంతోపాటు ప్రకృతి విపత్తులకు దొరకదని స్పష్టంచేశారు. జిల్లావ్యాప్తంగా 1,63,399 ఎకరాల్లో మొదటి పంట లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇప్పటివరకు 45,077 ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయని చెప్పారు. వాటిలో 11,825 ఎకరాల్లో మాత్రం ఎదజల్లే పద్ధతిని రైతులు అవలంబించారన్నారు. జిల్లావ్యాప్తంగా చూస్తే రాయవరం, ఆలమూరు, రావులపాలెం, మండపేట, రామచంద్రపురం, కొత్తపేట తదితర మండలాల్లో ఎక్కువ శాతం నాట్లు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లావ్యాప్తంగా 26వేల టన్నుల ఎరువులు సిద్ధంగా ఉన్నాయని వాటిలో యూరియా 10,400, డీఏపీ 2,600, పొటాష్ 1400, కాంప్లెక్స్ 10,900, సూపర్ 1400 టన్నుల ఎరువులు ఉన్నాయని చెప్పారు. అవసరమైతే మరో 3400 టన్నుల ఎరువులు సిద్ధంగా ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా 40 సంఘాలకు కిసాన్ డ్రోన్‌లను అందించే లక్ష్యంకాగా ఇప్పటి వరకు 23 సంఘాలకు డ్రోన్‌లను అందించామన్నారు. ఐదుగురు రైతులతో కూడిన సంఘాలకు రాయితీతో కిసాన్ డ్రోన్‌లను ప్రభుత్వం అందిస్తుందన్నారు. 80 శాతం రాయితీతో కూడిన యంత్ర పరికరాలను ప్రతి రైతు వినియోగించుకుని వ్యవసాయరంగంలో ఆర్థిక భారం తగ్గించుకోవాలని సూచించారు. తొలుత నారుమడి నుంచి పంటకోత వరకు వివిధ దశల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం నాగుల్లంక సొసైటీని పరిశీలించి స్థానిక రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని కార్యదర్శి సురేష్‌కు సూచించారు. ఇంచార్జ్ ఏడీఏ సీహెచ్‌డీ విజయకుమార్, సర్పంచ్ యల్లమిల్లి కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రతీ ఎకరాకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోండి

ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం, జూలై 15(ఆంధ్రజ్యోతి) : స్థిరీకరించబడిన ప్రతీ ఎకరాకు సాగునీరు సకాలంలో అందించే దిశగా జలవనరులు, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పూర్తి భాగస్వామ్యం వహించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఈ మూడు శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం ఏర్పాటుచేశారు. ఖరీఫ్ సాగునీటి సరఫరా స్థితిగతులపై సమీక్షించారు. కాల్వ చిట్ట చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందడంలేదని వస్తున్న ఫిర్యాదులపై అధికారులు స్పందించి పరిష్కార మార్గాలు సూచించాలని ఆదేశించారు. పంటకాల్వలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించి రైతుల ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ఇరిగేషన్ ఏఈ మండల వ్యవసాయాధికారి, తహశీల్దార్లు బృందంగా ఏర్పడి కాల్వలు తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఆక్రమణలు ఉన్నాయో గుర్తించి సాగునీటి సరఫరాకు ఎక్కడ ఆటంకం కలుగుతుందో చూడాలని సూచించారు. పైనుంచి కిందిస్థాయి వరకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం నీటి విడుదల జరుగుతోందని, కొన్ని కారణాల వల్ల సాగునీరు కాల్వ మధ్య శివారు భూములకు అందడం లేదని, వాటిని గుర్తించి పరిష్కరించాలని సూచించారు. డ్రైనేజీల్లో పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించి క్లీనింగ్ చేయాల్సిందిగా డ్రైనేజీ ఇంజనీర్లను ఆదేశించారు. కాల్వల్లో సాగునీటి ప్రవాహాలు నిర్దేశిత స్థాయిలో నిర్వహిస్తూ సమృద్ధిగా సాగునీరు అందించాలని ఆదేశించారు. జేసీ నిషాంతి, వ్యవసాయాధికారి బోసుబాబు పాల్గొన్నారు.



కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన జేసీ

పేదరిక నిర్మూలన కోసం పీ4 పథకాన్ని పక్కాగా అమలుచేయాలి : కలెక్టర్

అమలాపురం, జూలై 15(ఆంధ్రజ్యోతి): అమలాపురంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అధ్యక్షతన ఆర్థిక గణాంకశాఖ అధికారులు, డీఆర్డీఏ, డ్వారా, జీఎస్‌డబ్ల్యుఎస్ సిబ్బంది, విజన్ డాక్యుమెంట్ యూనిట్ సిబ్బందితో పీ-4 పథకం అమలుతీరుపై మంగళవారం సమీక్షించారు. రాష్ట్ర ప్రణాళికాశాఖ సంప్రదింపుదారులు సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పీ4 అమలుతీరును వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్‌కుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజిక రంగాల్లో పైకి తీసుకువచ్చే విధంగా పబ్లిక్, ప్రైవేటు పీపుల్ ప్రక్రియపై మాట్లాడారు. పీ4 విధానం అమలులో బాగా వెనుకబడినవారిని గుర్తించి వారి అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదరిక నిర్మూలనకు రెండు ప్రధాన మార్గాలని ఒకటి కుటుంబాన్ని దత్తత తీసుకోవడం, ఆ కుటుంబ అవసరాలకు నిధులు సమకూర్చడమన్నారు. కుటుంబానికి దీర్ఘకాలిక మార్గదర్శకత్వం, ఆర్థికసాయం అందించి వారు స్వయం సమృద్ధివైపు నడిపించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడమే పథకం లక్ష్యమన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వే, పేదలకు అందుతున్న సంక్షేమ లబ్ధిపై చర్చించారు. ఆగస్టు 15 నాటికి సర్వే పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. సీపీవో మురళీకృష్ణ, ఎల్డీఎం కేశవవర్మ, డ్వామా పీడీ మధుసూదనరావు, డీఆర్డీఏ పీడీ గాంధీ, జిల్లా ఉద్యానశాఖ అధికారి బీవీ రమణ, కలెక్టరేట్ ఏవో కాశీవిశ్వేశ్వరరావు, ఏపీడీ డి.రాంబాబు పాల్గొన్నారు.

'వంతెనల వద్ద జంక్షన్లను సుందరీకరించాలి'

అమలాపురం పట్టణ శివారు ఈదరపల్లి వంతెన ఎగువన, దిగువన ఉన్న జంక్షన్ల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలను సిద్ధంచేసినట్టు కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో మున్సిపల్ ఆర్అండ్‌బీ, రెవెన్యూ విద్యుత్‌శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల ఆధునికీకరించిన ఈదరపల్లి వంతెన దిగువ, ఎగువ జంక్షన్లను అముడా మున్సిపల్ శాఖల సమన్వయంతో సుందరీకరించాలని కలెక్టర్ తెలిపారు. జంక్షన్ల అభివృద్ధికి సమన్వయంతో పాటుపడాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పనులను పర్యవేక్షించారు. జేసీ నిషాంతి, ఆర్డీవో కె.మాధవి, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ రాజకుమారి, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాము పాల్గొన్నారు.

భర్త కాపురానికి తీసుకెళ్లనన్నాడని ఆత్మహత్యాయత్నం

- గడ్డి మందు తాగిన భార్య.. ఆసుపత్రికి తరలింపు.. అత్తింటిపై కేసు

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొని ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

5

పైసా మే పట్టా





ఫీజులుం!

ఫీజు బకాయి కట్టండి.. సర్టిఫికెట్లు పట్టుకెళ్లండి..

- కాలేజీ యాజమాన్యాల పట్టు
- ఇంజనీరింగ్ విద్యార్థుల ఇక్కట్లు
- రూ.1140 కోట్ల ఫీజు బాకీలు
- ఉద్యోగాలకు ప్రయత్నాలు
- సర్టిఫికెట్లు ఇవ్వడానికి ససేమిరా
- బాకీలు చెల్లించాలని డిమాండ్
- జమకాని ఫీజు రీయింబర్స్‌మెంట్

(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థులను నిండా ముంచేసింది. నాడు ఫీజులు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టింది. ఆ పాపం ప్రస్తుత ప్రభుత్వానికి చుట్టుకుంది. దీంతో సుమారు ఒక్క ఇంజనీరింగ్ కాలేజీలకే సుమారు వెయ్యి కోట్ల వరకూ ఫీజు బకాయిలు ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వేలాది మంది ఇంజనీరింగ్ విద్యా ర్థులకు కాలేజీలు చుక్కలు చూపిస్తున్నాయి. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయి. ఫీజు బకాయి చెల్లించేవరకు వాటిని ఇవ్వబోమంటూ సతాయిస్తున్నాయి. సకాలంలో తమ సర్టిఫికెట్లను కంపెనీలు, ఇతర విద్యాసంస్థలకు ఇవ్వకపోతే అవకాశాలు పోతాయని మొత్తుకుంటున్నారు. అటు కాలేజీ యాజమాన్యాలేమో తమకు ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు రాకపోవడంతో విద్యార్థులే చెల్లించాలని తెగేసి చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.540 కోట్ల వరకు ఉన్నాయి. ఇది కాకుండా గత వైసీపీ హయాంలో 600 కోట్లు వరకూ బాకీలు ఉండడం గమనార్హం.

బకాయిలు..ముప్పుతిప్పలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ జేఎన్టీయూ పరిధిలో మొత్తం 28 వరకు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ఇందులో పది కాలేజీలు ఒక్క కాకినాడ జిల్లాలోనే ఉన్నాయి. మిగిలిన 18 కాలేజీలు కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో ఉన్నాయి. మొత్తం 28 కాలేజీల్లో ఇంజనీరింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు 12 వేల మంది ఉన్నారు. విద్యార్థుల్లో అనేక మందికి క్యాంపస్ ప్లేస్‌మెంట్లు, ఆన్‌లైన్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగాలు లభించాయి. కొందరేమో ఉన్నత చదువులకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో సర్టిఫికెట్లు ఉండాలి. తీరా ఇప్పుడు ఇంజనీరింగ్ చదివిన కాలేజీలు వీటిని ఇవ్వ కుండా ఇబ్బంది పెడుతుండడంతో లబోదిబో మంటున్నారు. కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వొద్దని తెగేసి చెప్పేయడంతో ఎంత బతిమాలినా సిబ్బంది వీటిని ఇవ్వడం లేదు. దీంతో కొందరు అత్యవసరం అనుకున్న విద్యార్థులు అప్పులుచేసి ఫీజులు కడుతున్నారు. లేదంటే ఉద్యోగం పోతుందనే భయంతో బాకీలు చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

విద్యార్థుల జీవితాలతో ఆటలు

విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొన్ని కాలేజీలు తమ బకాయిలకు రాజధానిలో ఉన్న తాధికారులతో మాట్లాడుతున్నా స్పందన ఉండడం లేదు. పోనీ బాకీలు వేగంగా వస్తే సర్టిఫికెట్లు ఇవ్వాలని భావిస్తున్నా అది జరగడం లేదు. మరోపక్క బాకీలు రాకుండా సర్టిఫికెట్లు ఇచ్చేస్తే నష్టపోతామని భావిస్తున్నాయి. ప్రభుత్వం మారాక ఒక వాయిదా బాకీలు కాలేజీలకు అందాయి. ఇంకా మిగిలినవి రావాల్సి ఉందని చెబుతున్నాయి.అయితే ఫైనలియర్ విద్యార్థులు నాలుగు నుంచి ఐదు వాయిదాల వరకు బాకీలు చెల్లించాల్సి ఉందని చెబుతున్నాయి. దీంతో ఇప్పుడు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇంజనీరింగ్ పూర్తిచేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం నానాపాట్లు పడుతున్నారు. కొందరైతే ప్రభుత్వం నుంచి రావాల్సిన రీయంబర్స్‌మెంట్ డబ్బులు మినహా మిగిలినవన్నీ చెల్లిస్తామని కాలేజీలను ప్రాధేయపడుతున్నాయి. కానీ యాజమాన్యాలు మాత్రం ససేమిరా అంటున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియక విద్యార్థులు తలలు పట్టుకున్నారు. ఇంతకాలం ఎంతో కష్టపడి చదివి చివరిలో ఇదేంటిరా అంటూ తలలు బాదుకుంటున్నారు. కొన్ని కాలేజీలైతే మరీ దారుణంగా క్యాంపస్ ప్లేస్‌మెంట్లకు ఎంపికైన విద్యార్థులను సైతం బకాయిల పేరుతో వేధిస్తుండడంతో వారంతా కన్నీటి పర్యంతమవుతున్నారు. వాస్తవానికి గత వైసీపీ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను తల్లుల ఖాతాల్లో జమ చేసేవారు. ప్రభుత్వం మారాక నేరుగా కాలేజీల ఖాతాల్లోనే జమవుతున్నాయి.

రూ.1140 కోట్లపైనే..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంజనీరింగ్ కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీలు రూ.వెయ్యి కోట్ల వరకు పేరుకుపోయాయి.గత వైసీపీ హయాంలో రూ.600 కోట్ల వరకూ ఉన్నాయి.. ప్రస్తుత ప్రభుత్వంలో రూ.540 కోట్లు బకాయి ఉంది. దీంతో సర్టిఫికెట్లు ఆపి విద్యార్థుల నుంచి బాకీలు కట్టించుకోవాల్సి వస్తుందని యాజమాన్యాలు అధికారులకు సంజాయిషీ ఇస్తున్నాయి.ప్రధానంగా కాకినాడ జిల్లా మెట్టప్రాంతంలో ఉన్న ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీకి ఫీజు రీయిం బర్స్‌మెంట్ బాకీలు సెకండ్ ఇయర్ నుంచి ఫైనలియర్ విద్యార్థులవి కలిపి రూ.90 కోట్ల వరకు వసూలు కావాల్సి ఉంది. దానికి సమీపంలో ఉన్న మరో కాలేజీకి రూ.15కోట్ల వరకు పేరుకుపోయాయి.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరు భారీ ఇంజనీరింగ్ కాలేజీల బకాయిలే రూ.240 కోట్ల వరకు ఉన్నాయి. ఇవికాక మధ్యస్తంలో ఉండే పది కాలేజీల బకాయిలు రూ.150 కోట్లు, మిగిలిన మరో పది కాలేజీల బకాయిలు రూ.60 కోట్ల వరకు ఉన్నాయని ఆయా యాజమాన్యాలు వివరిస్తున్నాయి.

పెన్షనర్ల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- మాజీ ఎమ్మెల్సీ ఐవీ
- పెండింగ్ బకాయిలు తక్షణం విడుదల చేయాలి
- కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్‌తో మాజీ ఎమ్మెల్సీ ఐవీ



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అమలాపురం టౌన్, జూలై15(ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని మాజీ ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు (ఐవీ), రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎం.సాయివరప్రసాదరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చి నిబంధనలను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండుటెండను సైతం లెక్కచేయకుండా మంగళవారం జిల్లానలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది పెన్షనర్లు కలెక్టరేట్ ఎదుట టెంటువేసి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ధర్నా నిర్వహించారు. ధర్నా శిబిరాన్ని పారుపూడి కృష్ణశాస్త్రి ప్రారంభించారు. దశాబ్దాల కాలంపాటు పోరాటాలుచేసి సాధించుకున్న పెన్షనర్ల హక్కులు, ప్రయోజనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాయడం అమానుషమని, కేంద్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా చేపట్టినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి కేకేవీ నాయుడు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలను పునరాలోచనచేసి వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి దొరబాబు, జేఏసీ చైర్మన్ సీహెచ్ రాజశేఖర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతోపాటు ప్రవేశపెట్టిన వేలిడేషన్ అమెండ్‌మెంట్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ సవరణలు అమలులోకి వస్తే పెన్షనర్లు తీవ్రస్థాయిలో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. 12వ పే కమిషన్‌ను వెంటనే నియమించాలని, తక్షణం ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు తక్షణం విడుదల చేయాలని, ఉద్యోగ, పెన్షనర్లకు హెల్త్ ఇన్సూరెన్సు స్కీము అమలుచేయాలని.. కోవిడ్ సమయంలోనిలుపుదలచేసిన రైల్వే, విమాన టిక్కెట్లలో సీనియర్ సిటిజన్ల రాయితీలను తిరిగి పునరుద్ధరించాలని, పెన్షనర్ల కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని పదకొండేళ్లకు తగ్గించాలని ప్లకార్డులు చేతబూని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శి కోదండరామయ్య, దోనిపాటి వృథ్వి, విశ్రాంత ఉద్యోగుల తరఫున బి.వెంకటేశ్వర్లు సంఘీభావం తెలుపగా అసోసియేషన్ జిల్లాశాఖ ప్రతినిధులు మండలీక ఆదినారాయణ, వై.సత్తిరాజు, సీహెచ్. వెంకటేశ్వరరావు, శ్రీగిరిపద్మావతి పాల్గొన్నారు.



వెలుగుల 'సన్'తోషం!

- అదే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం లక్ష్యం
- ఉమ్మడి జిల్లాలో అమలుకు విద్యుత్ శాఖ కసరత్తు
- సబ్సిడీతో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు

విద్యుత్ వినియోగదారులను కరెంటు బిల్లులు షాక్ కొడుతున్నాయి. జేబులను గుల్లచేస్తున్నాయి. నెలనెలా బిల్లులు చెల్లించేందుకు నానా ఇబ్బందులు పడేవారి సంఖ్య కూడా పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయంగా మారింది.



(కాకినాడ-ఆంధ్రజ్యోతి)

అధికంగా విద్యుత్ వినియోగించే వారికోసం కేంద్రం ప్రవేశపెట్టిన పథకమిది. దీనికి అందరూ అర్హులే. 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు అందరికీ ఈ సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ రూఫ్ టాప్‌లను ప్రభుత్వమే ఏర్పాటు చేయనుంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఉదాహరణకు కాకినాడ జిల్లాలో ప్రస్తుతం 50,801 మంది ఉచిత విద్యుత్ పొందుతున్నారు. వీరిలో 25,275 మంది ఇళ్లకు రూఫ్‌టాప్‌లు ఉన్నాయి. మిగిలిన 25,256 మంది ఇళ్లపై ప్యానళ్ల ఏర్పాటుకు అవకాశం లేకపోవడంతో వీరి కోసం ప్రత్యేకంగా ఆయా గ్రామాల పరిధిలో స్థలాలు ఏర్పాటుచేసి ప్లాంట్లు నెలకొల్పనున్నారు. అందుకోసం సుమారు వంద ఎకరాలు అవసరమని గుర్తించి 80 ఎకరాలు సేకరించారు. అదేవిధంగా స్వచ్ఛందంగా ఈ పథకం కింద సోలార్ కనెక్షన్లు పెట్టుకునేవారి సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది ఆగస్టులోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోనూ వేలాది సోలార్ కనెక్షన్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖాధికారులు చర్యలు చేపట్టారు.

బీసీ, ఓసీ, ఇతర వర్గాలకు..

ఈ రెండు వర్గాలకు సబ్సిడీపై సోలార్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. బీసీలకు ఒక కిలో వాట్ యూనిట్‌కి రూ.65 వేల ఖర్చుతో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తోంది. ఇందులో రూ.30 వేల వరకు సబ్సిడీ ఉంటుంది. రెండు కిలో వాట్ యూనిట్‌కి రూ.1.30 లక్షలు ఖర్చయితే రూ.60 వేల వరకు సబ్సిడీ ఉంటుంది. మూడు కిలో వాట్ల యూనిట్‌కు రూ.2లక్షలు ఖర్చవుతుంది. అందులో రూ.75 వేల సబ్సిడీ ఉంటుంది.

ఇదే మంచి త'రుణం'..

పేద కుటుంబాలు ఎవరైనా ఒక కిలోవాట్ సోలార్ రూఫ్‌టాప్ యూనిట్ ఏర్పాటు చేయదలచుకుంటే దానికి కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఒక ఆఫర్ ప్రకటించారు. ఈ యూనిట్ విలువ రూ.65 వేలు. ఇందులో అందులో డ్వామా స్త్రీనిధి ద్వారా రూ.6 వేలు, బ్యాంకు రుణం రూ.59 వేలు ఇస్తారు. రూ.59 వేలులో సబ్సిడీ రూ.30 వేలు ఉంటుంది. అంటే చివరికి చెల్లించాల్సింది రూ.29 వేలు మాత్రమే. దీనిని కూడా వాయిదాల పద్ధతిలో చెల్లించవచ్చు. ఇది ఎస్సీ, బీసీ, ఓసీ అన్ని వర్గాలకు వర్తిస్తుంది.

ఇలా చేస్తున్నారు...

కాకినాడ జిల్లాలో మొత్తం ఏడు లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో గృహ విద్యుత్ కనెక్షన్లు ఐదు లక్షల వరకు ఉన్నాయి. కాకినాడ, పెద్దాపురం, జగ్గంపేటల్లో సోలార్ రూఫ్ టాప్‌ల ఏర్పాటుకు 6,792 మంది పేర్లు నమోదు చేసుకున్నారు. 2,200 మంది 6,200 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాల ఏర్పాటుకు ముందుకొచ్చారు. వీరిలో 1,776 మంది గృహాలపై 6,140 కిలోవాట్ల మేర ఫలకాలు ఏర్పాటు చేశారు. కాకినాడ డివిజన్‌లో 1,070, పెద్దాపురం డివిజన్‌లో 473, జగ్గంపేట డివిజన్‌లో 233 కనెక్షన్ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో సోలార్ యూనిట్ల ఏర్పాటుకు 40 మంది ప్రైవేటు ఏజెన్సీ టీమ్‌ను అప్పగించారు. ఈ టీమ్ వారికి కేటాయించిన మండలాల్లో ఈ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనుంది. ఒక కిలో వాట్‌కు ఒక రోజుకి ఐదు యూనిట్లు వస్తుంది. నెలకు 150 యూనిట్ల విద్యుత్ వినియోగించుకోవచ్చు. ఒక్కసారి సోలార్ రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకుంటే 25 ఏళ్లపాటు వాటి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని విద్యుత్ శాఖాధికారులు చెబుతున్నారు.

లబ్ధిదారులకు మేలు..



సూర్యఘర్ పథకంతో లబ్ధిదారులకు మేలు జరుగుతుంది. విద్యుత్‌చార్జీల నుంచి ఉపశమనం దక్కుతుంది. ఒకకిలోవాట్ సామర్థ్యంతో సోలార్‌ప్యానల్ ఏర్పాటుచేస్తే రోజుకు ఐదు యూనిట్ల విద్యుదుత్పత్తి అవుతుంది. అంటే నెలకు 150 యూనిట్ల విద్యుత్ వినియోగించుకోవచ్చు. రెండు, నుంచి మూడు కిలోవాట్ల యూనిట్లయితే నెలకు 300 యూనిట్ల విద్యుదుత్పత్తి అవుతుంది. గృహ అవసరాలకు 200 యూనిట్లు వాడగా మిగిలింది ప్రభుత్వం కొంటుంది. **-ఉదయభాస్కర్, డీఈ (ఆపరేషన్స్), ఈపీడీసీఎల్, కాకినాడ**

జేఎన్టీయూకేలో నేడు..
యూసీఈకే ఓక్ ఉత్సవాలు

- ముఖ్యఅతిథిగా సౌత్ ఏషియన్ యూనివర్సిటీ అధ్యక్షుడు, ప్రొఫెసర్ అగర్వాల్
- గౌరవ అతిథిగా యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వేద్ ప్రకాష్
- యూసీఈకే 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహణ



జేఎన్టీయూకేలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్

జేఎన్టీయూకే, జూలై 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూకేలో బుధవారం యూసీఈకే ఓక్ ఉత్సవాలు నిర్వహించనున్నారు. కాకినాడ నగరంలో 1946లో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించారు. 2025, జూలై 16 నాటికి కళాశాల 79ఏళ్లు పూర్తిచేసుకుని 80వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఓక్ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజలకు యూసీఈకే కళాశాల ప్రతిష్టను తెలియజేయనున్నారు. ఏడాదిపాటు అనగా 2025, జూలై 16 నుంచి 2026, జూలై 15 వరకూ వివిధ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికను సిద్ధం చేశామన్నారు.

ఓక్ ఉత్సవాలను బుధవారం ప్రారంభించనుండగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యూఢిల్లీలోని సౌత్ ఏషియన్ యూనివర్సిటీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కేకేఅగర్వాల్ పాల్గొంటున్నారని తెలిపారు. గౌరవ అతిథిగా యూజీసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ వేద్ ప్రకాష్, ప్రత్యేక అతిథులుగా పూర్వవిద్యార్థులు ఐఐటీమద్రాస్ నుంచి సీఎస్ఈ ప్రొఫెసర్ డి.జానకిరాం, బెంగళూరులోని ఎక్స్ఐఎంఈ పరిశోధనా విభాగం డీన్ ప్రొఫెసర్ ఎన్.ఎం.కే భట్టా, ఇన్వెకాస్ చైర్మన్ దశరథ్ గుడే హాజరుకానున్నారు. జేఎన్టీయూకే ఉపకులపతి ప్రొఫెసర్ సీఎస్ఆర్కే ప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. వర్సిటీలో అభ్యాసం, సాంకేతికత, సామాజిక బాధ్యతపట్ల స్ఫూర్తి కల్పించడం, పూర్వవిద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల మధ్య బంధాలను మరింత బలపరచడం, వివిధ రంగాల్లో విజయాలు సాధించిన పూర్వవిద్యార్థులను సత్కరించడంతోపాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

ఏడాది చివరి నాటికి లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అప్పగిస్తాం

- మంత్రి నారాయణ

సామర్లకోట, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పంపిణీకి నోచుకోని టిడ్కో ఇళ్ల సమస్యలన్నింటినీ ఈఏడాది చివరిలోగా పరిష్కరించి లబ్ధిదారులకు అప్పగించేందుకు అన్ని చర్యలు చేపట్టామని రాష్ట్ర మున్సిపల్ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగూరి నారాయణ వెల్లడించారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పతో కలిసి మంగళవారం రాత్రి ఆయన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 7లక్షలమంది టిడ్కో గృహాల అప్పగింత కోసం ఎదురుచూస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో టిడ్కో ఇళ్లను నిర్వీర్యం చేసిన కారణంగా వారి హయాంలో చెల్లించాల్సిన రూ.160కోట్లను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి బ్యాంకులకు చెల్లించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహ సముదాయాల్లో మౌలిక సదుపాయాలన్నింటినీ త్వరలోనే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. సామర్లకోట, పెద్దాపురం మున్సిపాల్టీల్లో చెరొక రూ.35కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చినరాజప్ప సూచనలకు ఆమోదం లభించిందన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియలు పూర్తయి పనులు మొదలుపెట్టనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అవకతవకలతో ఆర్థికశాఖ పూర్తిగా ఛిన్నాభిన్నమైందన్నారు. అయినా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తు.చ తప్పకుండా అమలు చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలోనే సుపరిపాలన అందించామన్న తృప్తిని పొందామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

వెంకన్న భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే సత్యానందరావు

ఆత్రేయపురం, జూలై 15(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి వివిధ రాష్ట్రాల నుంచి శనివారం వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వివిధశాఖల అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశించారు. మంగళవారం ఆర్డీవో శ్రీకర్ అధ్యక్షతన డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు, తహశీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్, సీఐ విద్యాసాగర్, దేవదాయశాఖ డీఈ ఉదయకుమార్, ఇంజనీరింగ్ బృందంతో కలిసి క్షేత్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. గత శనివారం సుమారు 70వేల మంది భక్తులు తరలివచ్చారని ప్రతి శనివారం భక్తులు పెరిగే అవకాశం ఉందన్నారు. భక్తులకు స్వామి వారి దర్శనం, తాగునీరు, వివిధ సౌకర్యాలు, అన్నప్రసాదం సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడంతోపాటు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. భద్రత ఏర్పాట్లపై పోలీసులకు సూచనలు చేశారు. ప్రతిభక్తుడు స్వామివారిని సంతృప్తిగా దర్శనం చేసుకుని వెళ్లాలని అసౌకర్యాలు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనసూచించారు. ఆలయ పరిసరాలు, పార్కింగ్ స్థలాలు, రోడ్లు, మరుగుదొడ్లు తదితర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.



వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బండారు

వెంకన్న ఆదాయం రూ.3.15లక్షలు

వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. నోము ఆచరించిన అష్టోత్తర పూజలు, నిత్యకళ్యాణాలు నిర్వహించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.3,15,209 లభించినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు.

శాకంబరిగా పెద్దాపురం మరిడమ్మ



భక్తుల కొంగు బంగారం అయిన పెద్దాపురం మరిడమ్మను ఆషాఢ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పలు రకాల కూరగాయలు, ఆకు కూరలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. శాకంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారిని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం సహాయ కమిషనరు కె.విజయలక్ష్మి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- పెద్దాపురం (ఆంధ్రజ్యోతి)

కేబుల్ ఆపరేటర్లపై రాజకీయం తగదు

- లక్షలాది మంది ఉపాధిని దెబ్బతీయొద్దు
- కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తే ఊరుకోం
- ఫైబర్‌నెట్ ఆపరేటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండారు కృష్ణమూర్తి

కాకినాడ/కాకినాడ సిటీ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి రంగంలో జీవనోపాధి పొందుతున్న సెమీ స్కిల్డ్ కేబుల్ ఆపరేటర్ వ్యవస్థ పట్ల చిన్నచూపుతో వ్యవహరించడం వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఏమాత్రం తగదని ఫైబర్‌నెట్ ఆపరేటర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండారు కృష్ణమూర్తి అన్నారు. కేబుల్ ఆపరేటర్లను విమర్శిస్తూ కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చేలా అంబటి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం ఆయన కాకినాడలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేల కేబుల్ ఆపరేటర్లతో పాటు వారి వద్ద ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మంది స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. సమస్య మూలం ఎక్కడుందో తెలుసుకుని ప్రత్యక్షంగా అక్కడే తేల్చుకోవాలి తప్ప ఎలాంటి సంబంధం లేని కేబుల్ ఆపరేటర్లకు నష్టం వాటిల్లేలా రాంబాబు మాట్లాడడం మంచిది కాదన్నారు. ఏపీ ఫైబర్‌నెట్ సంస్థ పురోగతికి తీసుకోవాల్సిన భవిష్యత్తు ప్రణాళికపై సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. కొన్నేళ్లుగా ఏపీ ఫైబర్‌నెట్ కోల్పోయిన కనెక్షన్ల వల్ల అటు సంస్థతో పాటు ఇటు ఏపీఎస్ఎఫ్ఎల్ కేబుల్ ఆపరేటర్లు కూడా తీవ్రంగా నష్టపోయారని, ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి కేబుల్ ఆపరేటర్లకు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కేబుల్ సంఘం సీనియర్ నాయకులు అడపా వెంకటరావు, మల్లిపూడి శ్రీనివాస్, రాయుడు సూర్యప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో రెండో విడత ప్రవేశానికి గడువు పొడిగింపు

కార్పొరేషన్ (కాకినాడ), జూలై 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో 2025-26 సంవత్సరానికి ప్రవేశం కోసం రెండో విడత కౌన్సెలింగ్‌ను ఏపీటీటీ-2025 పరీక్షల కారణంగా పొడిగించినట్టు కాకినాడ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.వేణుగోపాల్ తెలిపారు. ఈ నెల 20లోపు అడ్మిషన్ రిజిస్ట్రేషన్, 22వ తేదీలోపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ప్రభుత్వ ఐటీఐల్లోను, 26, 27 తేదీల్లో ప్రైవేటు ఐటీఐల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు 0884-2348182, 9440408182 నెంబర్లను సంప్రదించాలన్నారు.

20న ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ బాలికల జట్టు ఎంపిక

పిఠాపురం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బాస్కెట్ బాల్ బాలికల జట్ల ఎంపిక ఈ నెల 20న కాకినాడ జిల్లా పిఠాపురం పాత బస్టాండు వద్ద గల మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతుందని ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జా మాణిక్యాలరావు (అయలు) తెలిపారు. 2007 జనవరి 1 తర్వాత పుట్టిన వారే అర్హులని చెప్పారు. ఇక్కడ ఎంపికైన వారు పిఠాపురంలో ఆగస్టు 14 నుంచి జరిగే 10వ ఆంధ్ర రాష్ట్ర బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గలవారు పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు ఒరిజనల్‌తో 20వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు కాకినాడలోని జిల్లా క్రీడా మైదానం వద్దకు రావాలని సూచించారు.



ఆయోధ్యలో పర్యటిస్తున్న పీఐసీ బృందం

సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి ప్రణాళికలు

- డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు

పెద్దాపురం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పేర్కొన్నారు. ఆప్కాబ్ పర్సన్ ఇన్‌చార్జి (పీఐసీ), సీనియర్ అధికారులు మార్గయాత్రలో భాగంగా ఉత్తర ప్రదేశ్‌లోని ఆయోధ్య డీసీసీబీని సందర్శించారు. సహకార రంగంలో అమలు చేస్తున్న ఉత్తమ పద్ధతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం, వాటి అమలులో విజయవంతమైన మార్గాలను తెలుసుకోవడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సందర్శన కొనసాగుతోందని బాబు తెలిపారు. గతంలో నష్టాలను చవిచూసినా ప్రభుత్వం పారదర్శక విధానాల అనుసరణ ద్వారా నష్టాల ఊబి నుంచి బయటపడుతున్నామని ఆయన చెప్పారు. ఆర్థిక పునరుద్ధరణ, స్వతంత్ర ప్రణాళికలు, ఆదాయ మార్గాలను విస్తరణ చేయడం, సంక్షేమ పథకాలను వినియోగదారులకు సమర్థవంతంగా చేరవేయడం, నిధుల వినియోగం తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకున్నామని రామస్వామి వివరించారు.

గిన్నిస్ రికార్డు గ్రహీత శ్యామలకు ఎమ్మెల్యే అభినందన

కాకినాడ సిటీ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఓపెన్ వాటర్ స్విమ్మర్ గోలి శ్యామల కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబును మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. 2024లో విశాఖ నుంచి కాకినాడ వరకు సముద్రంలో 150 కిలోమీటర్లు ఈది గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించానని, 30 కిలోమీటర్ల పొడవైన పాక్ జలసంధిని 13.47 గంటల్లో ఈది ప్రపంచంలో భారతదేశ రెండో మహిళగా, తొలి తెలుగు మహిళగా రికార్డు సృష్టించానని వివరించారు. శ్యామలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును ఎమ్మెల్యే అందజేసి భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.



శ్యామలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు

సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



అన్నదాన విభాగం సూపరింటెండెంట్ సతీష్‌కు విరాళం అందజేస్తున్న బాల

అన్నవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యన్నదాన పథకానికి మంగళవారం ఒక దాత రూ.లక్ష విరాళంగా సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగోల్‌కు చెందిన వేముల బాల ఈ మొత్తాన్ని అన్నదాన విభాగం సూపరింటెండెంట్ కోటమర్తి సతీష్‌కు అందజేయగా దాతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కంచిభట్ల రాంబాబు పాల్గొన్నారు.

సత్యదేవుని సన్నిధిలో తెలంగాణ మంత్రి లక్ష్మణ్‌కుమార్

అన్నవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవుని సన్నిధికి మంగళవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి లక్ష్మణ్‌కుమార్ విచ్చేశారు. ఆయన కుటుంబసభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆయనకు వేద పండితులు వేదాశీర్వచనాలు అందజేశారు.

మంత్రికి స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



నిర్లక్ష్యం ఖరీదు... నిండు ప్రాణం

» ప్రసవ సమయంలో గిరిజన మహిళ మృతి
» రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఘటన
» ఆలస్యంగా వెలుగులోకి..




కాకూరి పార్వతి (ఫైల్‌ఫొటో)
పార్వతికి ప్రసవించిన బిడ్డ

రంపచోడవరం/వై. రామవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో నిర్లక్ష్యానికి వై.రామవరం మండలానికి చెందిన కాకూరి పార్వతి అనే గర్భస్థ గిరిజన మహిళ తక్షణం మృతిచెందిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ నెల 11న జరిగిన ఈ ఘటనను ఆసుపత్రి వైద్యులు అత్యంత గోప్యంగా ఉంచడం శోచనీయం. దీని పూర్వాపరాలిలా ఉన్నాయి. అల్లూరి జిల్లా వై.రామవరం మండలం జాజిగడ్డ గ్రామానికి చెందిన కాకూరి పార్వతి జూన్ 28న వై.రామవరం కమ్యూనిటీ ఆస్పత్రి నుంచి రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి ప్రసవం కోసం తీసుకువచ్చారు. 13రోజుల పాటు ఆమెను ఇక్కడే ఉంచారు. ఈనెల 11న ఆమెకు సాధారణ ప్రసవం చేశారు. బిడ్డ జన్మించిన వెంటనే ఆమె మరణించింది. బిడ్డను కూడా తదుపరి పర్యవేక్షణ కోసం కాకినాడ సాధారణ ఆస్పత్రికి తరలించారు. కాకూరి పార్వతికి ఇది రెండో ప్రసవం. తొలి ప్రసవం కూడా సాధారణంగా అప్పట్లో రాజమండ్రి ఆస్పత్రిలో జరిగింది. ఆమె విషయంలో రంపచోడవరం ఆసుపత్రిలో సరైన వైద్యపర్యవేక్షణ కరువైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే గైనకాలజిస్టు పర్యవేక్షణలో ప్రసవాన్ని నిర్వహిస్తారు. సాధారణ ప్రసవానికి అవకాశం లేని పరిస్థితుల్లో అన్ని వసతులూ ఉన్న ఆసుపత్రిలో సిజేరియన్ చేస్తారు. కానీ ఇక్కడ ఏం జరిగిందన్నది ఎవరూ చెప్పడం లేదు.

● ఐటీడీఏ పీవో చెప్పిన రోజే..

ఈనెల 11నే రంపచోడవరం ఐటీడీఏ పీవో రంపచోడవరం ఏరియా ఆస్పత్రిని తనిఖీ చేసి రోగులపట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించి ఎటువంటి ప్రాణహానీ లేకుండా చూడాలని, అత్యవసర కేసులను హుటాహుటిన కాకినాడకో, రాజమండ్రికో తరలించాలని, ఇందులో ఏ నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన రోజునే గిరిజన మహిళ మరణం చోటుచేసుకుంది. అసలు ఈ ప్రసవం జరిగే సమయంలో వైద్యుల పర్యవేక్షణ ఉందా లేదా అన్నది కూడా తేలాల్సి ఉంది. తన భార్య మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కాకూరి పార్వతి భర్త దుర్గాప్రసాద్ ఆరోపిస్తున్నారు. 13 రోజులపాటు తన భార్య ఏరియా ఆస్పత్రిలోనే ఉన్నా ఆమె పరిస్థితి ఏంటో గ్రహించకుండానే ప్రసవం చేశారని, ఆ సమయంలో ఏదో కారణంతో తన భార్య చనిపోయిందని చెప్పి తనతో కాగితాలపై సంతకాలు తీసుకున్నారని ఆయన చెప్తున్నారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రి నిర్లక్ష్యానికి తన ఇద్దరు బిడ్డలకు తల్లి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోయిన భార్యకు అంత్యక్రియలు చేసుకోవాలో, తన పసిగుడ్డును కాపాడుకోవడానికి కాకినాడకు వెళ్లాలో తేల్చుకోలేక దుర్గాప్రసాద్ నలిగిపోయాడు. తన ఆవేదనను దిగమింగుకుని భార్య అంతిమ సంస్కారాలు నిర్వహించి తన బిడ్డను కాకినాడ ఆస్పత్రిలో సంరక్షించుకుంటున్నాడు. ఈ ఘటనపై ఇంత వరకూ కనీస విచారణకు కూడా ఐటీడీఏ కానీ, వైద్య విధాన పరిషత్తు ఉన్నతాధికారులు కానీ ఆదేశించకపోవడం శోచనీయం. కాగా దీనిపై పాడేరులోని ఆరోగ్యసేవల జిల్లా కోఆర్డినేటర్ డా.నీలవేణి వివరణ ఇస్తూ గిరిజన మహిళ ప్రసవ సమయంలో మృతిచెందిన ఘటన తన దృష్టికి వచ్చిందని, దీనిపై తమ డైరెక్టరుకు సమాచారం ఇచ్చామని, అక్కడినుంచి ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని స్పష్టం చేశారు.

'అనకాపల్లి' టు గొల్లప్రోలు

● గంజాయిని కొనుగోలు చేసి తెస్తూ విక్రయాలు
● పట్టుబడిన ఐదుగురు యువకులు... అందులో ఒక బాలుడు
● నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం
● నిందితుల్ని అరెస్టు చేసిన గొల్లప్రోలు పోలీసులు



నిందితులను చూపుతున్న పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ

గొల్లప్రోలు, జూలై 15 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లా నుంచి గంజాయిని కొనుగోలు చేసి తెచ్చి విక్రయిస్తున్న ఐదుగురు యువకులను కాకినాడ జిల్లా గొల్లప్రోలు పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు మంగళవారం పిఠాపురం సీఐ జి.శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ ఎన్.రామకృష్ణ విలేకరులకు వివరాలను వెల్లడించారు. గొల్లప్రోలు పట్టణ శివారు ఈబీసీ కాలనీ దాటిన తర్వాత ఉన్న ఒక ప్రైవేట్ లే-ఔట్‌లో గంజాయి విక్రయిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు సీఐ, ఎస్ఐ ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఆ సమయంలో నలుగురు యువకులు గంజాయిని వాటాలుగా వేసుకుంటున్న దాన్ని గుర్తించారు. అలాగే వారి వద్ద నుంచి నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గంజాయి సరఫరా చేసే వ్యక్తి నుంచి తీసుకువచ్చి, అందులో కొంత వారి వినియోగానికి ఉంచుకుని, మిగిలిన దాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నట్టు వెల్లడైంది. ఇందులో కాకినాడ రేచర్లపేటకు చెందిన కడియపు ప్రేమ్‌కుమార్, మరో బాలుడు, నక్కపల్లి మండలం రాజంపేటకి చెందిన మడ్డు లోకేష్, పిఠాపురం మంగాయమ్మరావుపేటకు చెందిన ధనాల మనోహర్, కొత్తపల్లి మండలం మూలపేటకి చెందిన రామిశెట్టి దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేశారు. నిందితుల్ని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ చెప్పారు.

అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

● చోరీ సొత్తు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సీఐ, తదితరులు

సామర్లకోట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట పట్టణ శివారు కొత్త వంతెన సమీపంలో మంగళవారం అనుమానాస్పదంగా తిరుగుతున్న అంతర్ రాష్ట్ర నేరస్థుడు కంచర్ల మోహనరావు అలియాస్ మోహన్‌గా గుర్తించి సామర్లకోట పోలీసులు అరెస్టు చేశారు. అలాగే అతని వద్ద నుంచి 50 గ్రాముల బంగారం, 300 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు సామర్లకోట సీఐ కృష్ణభగవాన్ తెలిపారు. క్రైం సీఐ అంకబాబు, పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు నేతృత్వంలో నిఘా వేసి పట్టుకున్నామన్నారు. కేసుకు సంబంధించి ఎస్ఐ రమేష్‌బాబు, తదితర క్రైం సిబ్బందిని ఎస్‌డీపీవో అభినందించారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొని ఒకరి మృతి

● మరొకరికి తీవ్ర గాయాలు



అవిడి సత్తిపండు (ఫైల్ ఫొటో)

రావులపాలెం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మోటార్‌సైకిల్‌తో జాతీయ రహదారిని దాటుతున్న ఇద్దరి వ్యక్తులను ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్రగాయాలపాలయ్యారు. వివరాల్లోకి వెళితే రావులపాలెం మండలం గోపాలపురానికి చెందిన అవిడి సత్తిపండు (51), అతడి స్నేహితుడు అత్తిలి ఏసుబాబు కలిసి ఓ పని మీద మోటార్‌సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా గోపాలపురం చెక్‌పోస్టు వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొంది. దీంతో తీవ్రగాయాలైన ఇరువుర్ని కొత్తపేట ఆసుపత్రికి తరలించగా, సత్తిపండు అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఏసుబాబుకు వైద్యం అందించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రావులపాలెం సీఐ శేఖర్‌బాబు తెలిపారు.

గోకివాడ, పి.దొంతమూరు

ఫీల్డ్ అసిస్టెంట్ల సస్పెన్షన్

పిఠాపురం రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో అవకతవకలకు పాల్పడిన కాకినాడ జిల్లా పిఠాపురం మండలం గోకివాడ, పి.దొంతమూరు ఫీల్డ్‌అసిస్టెంట్లను సస్పెండ్ చేస్తూ డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఇవి మంగళవారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయానికి చేరాయి. గోకివాడ ఫీల్డ్ అసిస్టెంట్ రాపా నవరత్నం ఒక వ్యక్తికి ఆరు రోజులు మస్తరు వేసి రూ.1,411 చెల్లించినట్టు అదే గ్రామానికి చెందిన గరగ నాగేశ్వరరావు డ్వామా, పాడా పీడీలకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏపీడీ వసంతమాధవి విచారణ చేపట్టి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్టు గుర్తించడంతో విధుల నుంచి తాత్కాలికంగా తొలగించారు. అలాగే పి.దొంతమూరు ఫీల్డ్ అసిస్టెంట్ విఘ్నేశ్వరరావు పనుల్లోకి రాకుండానే పలువురి పేర్లపై మస్తర్లు వేసి సుమారు రూ.25వేలు దుర్వినియోగం చేసినట్టు విచారణలో వెల్లడైంది. దీంతో ఆయన్ను సస్పెండ్ చేశారు. వీరిద్దరి సస్పెన్షన్‌ను ఏపీవో నాయుడు ధ్రువీకరించారు.

హ్యాట్సాప్ .. డ్రైవర్!

● ఎగ ఊపిరితో బాధపడుతున్న కండక్టర్ గణేష్
● గమనించి ఆర్టీసీ బస్సునే అంబులెన్స్‌గా చేసి ఆసుపత్రికి తరలింపు
● కండక్టర్ ప్రాణాలు కాపాడిన డ్రైవర్ కుమార్‌కు తోటి సిబ్బంది అభినందనలు




ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కండక్టర్ గణేష్, పక్కన ఆర్టీసీ బస్సు

రాజమహేంద్రవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): వైద్యో నారాయణో హరిః అంటారు.. ఎందుకంటే ప్రాణాలు నిలిపేవాడు వైద్యుడు.. ఆయన దేవుడితో సమానమని అర్థం. అయితే.. మంగళవారం జరిగిన సంఘటన చూస్తే డ్రైవరో నారాయణో హరిః అనాలేమో!. తక్షణం స్పందించిన ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ ఊపిరిని టాప్ గేర్‌లో నిలిపారు. వివరాల్లోకి వెళ్తే.. రాజమహేంద్రవరం-సీతానగరం, పురుషోత్తపట్నం పటిల్ సర్వీసు బస్సు నడుస్తోంది. దానికి గణేష్ కండక్టరు కాగా.. డ్రైవర్‌గా కాటవరానికి చెందిన యూఎస్ కుమార్ ఉన్నారు. ఎండ మండిపోతున్నా.. మంగళవారం నాలుగు ట్రిప్పులు వేశారు. ఐదో ట్రిప్పు వెళ్లి బుధవారం ఉదయం మొదటి బస్సుగా పురుషోత్తపట్నం నుంచి రావాల్సి ఉంది. అయితే, నాలుగో ట్రిప్పుగా గోకవరం బస్టాండుకు వచ్చిన తర్వాత తిరిగి వెళ్లడానికి ఒక గంట సమయం ఉంది. ఈలోపు బస్సులోనే ఉన్న గణేశ్ ఎగఊపిరితో ఆందోళన పడుతున్నాడు. గుండెపై చేయివేసుకొని తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఇది గమనించిన డ్రైవర్ కుమార్ అంబులెన్స్ కోసం ఎదురుచూడలేదు.. తన పైఅధికారి (ఆర్టీసీ సీఐ)కి ఫోన్ చేశారు. వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లమని ఆదేశించడంతో బస్సును టాప్ గేర్‌లో ప్రభుత్వాస్పత్రికి తీసుకొచ్చారు. అంతే వేగంతో స్పందించిన డాక్టర్ భారతి ఆయన్ని పరీక్షించి ఈసీజీ, తదితర వైద్య పరీక్షలు చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని చెప్పడంతో తోటి సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. ఎండలు మండిపోతున్న వేళ కనీస విశ్రాంతి లేకుండా బస్సులు తిప్పడంతో సిబ్బంది ప్రాణాలపైకి వస్తోందనే ఆవేదన వ్యక్తమవుతోంది. రెండేళ్ల క్రితం ఇలాగే ఒక డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో నేరుగా ప్రభుత్వాస్పత్రికి బస్సును నడిపించారు. ఆ సమయంలో బస్సులో ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వ్యవహరించడంతో ఆయనకు. ప్రయాణికులకు ప్రమాదం తప్పింది. ఆర్టీసీ సిబ్బంది నిబంధనల ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించకపోవడంతో ఇలాంటి తీవ్రమైన సమస్యలు వస్తున్నట్టుగా తెలుస్తోంది.

సాధారణ స్థాయికి గోదావరి ప్రవాహం



రాజమహేంద్రవరం వద్ద వరద ప్రవాహం



ధవళేశ్వరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఐదు రోజులుగా ఉధృతంగా ప్రవహించిన గోదావరి క్రమంగా సాధారణ స్థాయికి చేరుకుంటోంది. ధవళేశ్వరం వద్ద బుధవారం సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ 175 గేట్లను 0.30 మీటర్ల మేర పైకి ఎత్తి 1,59,747 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో గోదావరి నీటిమట్టం 10.70 అడుగులుగా నమోదయింది. వ్యవసాయ అవసరాల కోసం 3 డెల్టాలకు 14400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువున భద్రాచలం వద్ద క్రమంగా తగ్గుతున్న నీటి మట్టం బుధవారం సాయంత్రానికి 18.40 అడుగులకు చేరుకుంది.

ఓడలరేవు ఓఎన్జీసీ ప్లాంటులో మంటలు

అదుపు చేసిన ఫైర్ సిబ్బంది

అల్లవరం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు ఓఎన్జీసీ టెర్మినల్ ప్రహరీ సమీపంలో ఆక్వా చెరువుల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మంగళవారం విద్యుత్ తీగలు కలిసిపోయి మంటలు వ్యాపించాయి. విద్యుత్ లైన్‌మెన్ సరఫరాను నిలిపివేయడంతో ఓఎన్జీసీ ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో మూడు తాడి చెట్లు దగ్ధమయ్యాయి. ఓడలరేవు తీరం సీఆర్‌జడ్ పరిధిలో ఆక్వా చెరువుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నెలకొల్పగా తీగలు రెండు కిలోమీటర్ల పొడవునా నేలపైన పడడంతో యమపాశాలుగా మారాయి. అనధికార విద్యుత్ సరఫరా ఇవ్వడం వల్లే ప్రమాదానికి కారణంగా పలువురు భావిస్తున్నారు.

కుమార్తెల అదృశ్యంపై ఫిర్యాదు



కడియం, జూలై 15(ఆంధ్రజ్యోతి): తమ కుమార్తెలు కనిపించడం లేదని కడియం గ్రామానికి చెందిన పంద్రిళ్ల చెల్లా చంద్రారత్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ పెద్ద కుమార్తె వీరనాగవల్లి పదో తరగతి, చిన్న కుమార్తె పద్మప్రియ తొమ్మిదో తరగతి చదువుకున్నారని, ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటున్నారన్నారు. మంగళవారం ఉదయం గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లి వస్తామని చెప్పి వెళ్లిన వారు తిరిగి రాలేదని, వెళ్లే సమయంలో సెల్‌ఫోన్లు వెంట తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి ఆచూకీ తెలిస్తే 94407 96587, 93477 05890 నెంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

ఆంధ్రా పాలిటెక్నిక్‌లో స్పాట్ అడ్మిషన్లకు

దరఖాస్తుల ఆహ్వానం

సర్పవరం జంక్షన్, జూలై15 (ఆంధ్రజ్యోతి): కాకినాడ ఆంధ్రా పోలిటెక్నిక్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ఒకేషనల్ ద్వారా రెండో సంవత్సరంలో డిప్లొమో కోర్సుల్లో మిగిలిన సీట్ల కోసం ఈనెల 19న స్పాట్ అడ్మిషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్.జనార్ధనరావు ఓ ప్రకటనలో తెలియజేశారు. దీనికి ఐవీసీ-2025, ఇంటర్ ఒకేషనల్ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. ఈనెల 18వ తేదీ సాయంత్రం 5గంటల్లోపు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఏదొక పాలిటెక్నిక్ కాలేజీలో 6 నుంచి ఇంటర్ వరకూ స్టడీ సర్టిఫికెట్లు, టెన్త్, ఇంటర్ మార్కుల మెమోలు టీసీ, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ల జెరాక్స్ కాపీలతో దరఖాస్తులను అందజేయాలని కోరారు. 19న కాకినాడ ఏపీటీలో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని కోరారు.

పొగాకు సాగు పరిమితికి మించొద్దు

పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్



దేవరపల్లిలో పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న యశ్వంత్‌కుమార్

దేవరపల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): పొగాకు పంటను పరిమితి మేరకే పండించాలని పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్‌కుమార్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లిలో పొగాకు వేలం కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి వేలం ప్రక్రియను పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో యశ్వంత్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థలో పొగాకు పంట నియంత్రణ ఒప్పందంపై మన దేశం కూడా సంతకం చేసిందని, దానికి మేరకే పొగాకు పంటను పండించాలన్నారు. రైతులు పొగాకుతో పాటు ప్రత్యామ్నాయ పంటలు పండించుకోవాలన్నారు. జింబాబ్వే, బ్రెజిల్, టాంజానియా, యుగండ, ఆఫ్రికా దేశాల్లో పొగాకు ఉత్పత్తి పెరిగిందని, దాని ప్రభావం మన పొగాకుపై పడుతుందన్నారు. ఈ ఏడాది 61మిలియన్ కిలోల పొగాకు పంటకు అనుమతిస్తే 80 మిలియన్ కిలోలు పండించారన్నారు. వచ్చే ఏడాది 49 మిలియన్ కిలోలకే అనుమతి ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ ఏడాది అక్టోబర్ నెలలో వేయాల్సిన నాట్లు ఆలస్యంగా వేశారన్నారు. భాదవ, నల్ల నెలల్లో వర్జీనియ పొగాకు పండించడం వల్ల నాణ్యత కోల్పోతుందని దాని ప్రభావం మన పొగాకుపై పడుతుందన్నారు. గత ఏడాది పొగాకు అదనపు పంటపై సెస్ లేకుండా రూ.124 కోట్లు రైతులకు లబ్ధి చేకూరిందని ఈ ఏడాది ఆ పరిస్థితి ఉండదన్నారు. అమ్మకాలు సెప్టెంబరు నెలాఖరుకు పూర్తవుతాయన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ప్రసాద్, దేవరపల్లి పొగాకుబోర్డు వేలం నిర్వహణాధికారి హేమస్మిత, రైతు సంఘం నాయకులు కరుటూరి శ్రీనివాసరావు, కేవీవీ సత్యనారాయణ, రైతులు యాగంటి వెంకటేశ్వరరావు, బిక్కిన నాగరాజు, యగంటి సాయిబాబు పాల్గొన్నారు.

భర్త కాపురానికి తీసుకెళ్లనన్నాడని ఆత్మహత్యాయత్నం

● గడ్డి మందు తాగిన భార్య.. ఆసుపత్రికి తరలింపు.. అత్తింటిపై కేసు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్యామల

అమలాపురం రూరల్, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి తిరిగి వచ్చిన భర్త.. భార్యపై అనుమానం పెంచుకోవడంతో పాటు కాపురానికి తీసుకెళ్లనని పెద్దల సమక్షంలో చెప్పడంతో అవమాన భారంతో భార్య గడ్డిమందు తాగి అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఎస్ఐ వై.శేఖర్‌బాబు మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం హైస్కూలు సెంటర్‌కు చెందిన దూనబోయిన రమేష్‌తో నల్లమిల్లి రాజీవ్ గృహకల్పకు చెందిన శ్యామలతో వివాహం జరిగింది. వివాహమైన కొద్దికాలానికే రమేష్ ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లాడు. 8 నెలల క్రితం స్వగ్రామానికి వచ్చి తనకు తెలిసిన సెంట్రింగ్ పని చేసుకుని జీవిస్తున్నాడు. గల్ఫ్‌లో ఉండగానే భార్య శ్యామలపై అనుమానం పెంచుకున్నాడు. దాంతో ఈ నెల 14న నేదునూరు పెదపాలెంలో పెద్దల సమక్షంలో తగువు నిర్వహించారు. భార్యపై అనుమానం పెంచుకోవడం, కాపురానికి తీసుకెళ్లనని రమేష్ తెగేసి చెప్పడంతో సోమవారం రాత్రి ఇంటికి తిరిగి వచ్చిన శ్యామల ఇంట్లో ఉన్న గడ్డిమందును తాగేసింది. తల్లి గుర్తించే సరికే ఆమె అపస్మారక స్థితికి చేరుకుంది. దీంతో శ్యామలను హుటాహుటిన అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ మంగళవారం శ్యామల ఇచ్చిన సమాచారం ఆధారంగా భర్త రమేష్ కుటుంబ సభ్యులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు.

తుని పోలవరం పనుల్లో ప్రమాదం

ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు

తుని రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): తుని పట్టణ శివారు కత్రాళ్లకొండ వద్ద జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా ఏర్పాటవుతున్న భారీ అక్విడెక్ట్ వద్ద ప్రమాదం జరిగింది. వెస్ట్ బెంగాల్‌కు చెందిన పలువురు కార్మికులు సుమారు వంద అడుగుల లోయలో ఐరన్ ఊచలు అమరుస్తుండగా ప్రమాదవశాత్తూ కార్మికులపై పడ్డాయి. దీంతో శ్రీనివాస్, రెహమాన్ అనే ఇద్దరి కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని హుటాహుటిన బయటకు తీసి తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారికి వైద్యులు పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కాంట్రాక్టర్లపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్మికుల పట్ల జాగ్రత్తలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.

487 మెట్రిక్ టన్నుల ఇసుక సీజ్

బిక్కవోలు, జూలై 15(ఆంధ్రజ్యోతి): బలభద్రపురం శివారు కానేడులో బలభద్రపురానికి చెందిన దుర్గాప్రసాద్, మొండి వీరవెంకట అభినవ అక్రమంగా నిల్వ వుంచిన ఇసుకను జిల్లా మైనింగ్ అండ్ జియాలజి ఆఫీసర్ డి.ఫణిభూషణరెడ్డి మంగళవారం సీజ్ చేశారు. ఇంటి నిర్మాణానికి ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచడంతో ఫణిభూషణరెడ్డి సిబ్బందితో వచ్చి ఆధారాలు చూపమనగా, చూపకపోవడంతో 487 మెట్రిక్ టన్నుల ఇసుకను సీజ్ చేసి బిక్కవోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ వి.రవిచంద్రకుమార్ కేసు నమోదు చేశారు.

కేసుల పరిశీలనపై సూచనలు

జిల్లా అడాల్ట్ ట్రయల్ రెఫర్మ్ కమిటీ మీటింగ్ నిర్వహించిన ఉమ్మడి జిల్లా జడ్జి సునీత



సమావేశం నిర్వహిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత

రాజమహేంద్రవరం సిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): జిల్లా అడాల్ట్ ట్రయల్ రిఫర్మ్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌ను ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ(డీఎల్ఎస్ఏ) చైర్మన్ గంధం సునీత నిర్వహించారు. మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి కార్యాలయంలో జరిగిన సమావేశంలో విద్యార్థుల్లో ఉన్న క్రిమినల్ కేసుల పరిశీలన, డ్రగ్స్, పెయిడ్ ఫైల్ కేసుల విషయంలో పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. టీనేజ్/జ్యూవనైల్ విషయాల్లో డ్రగ్స్ ఎఫెక్ట్, ఎదుర య్యే సమస్యలపై తాత్కాలిక చట్టాల గురించి చర్చించారు. సంబంధిత అధికారులకు తగిన స్పష్టతను ఇచ్చారు. ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్ సందర్భంలో డీఎల్ఎస్ఏ కార్యదర్శిపై బాధ్యతల పరిధులపైకూ లంకుషంగా చర్చలు జరిపారు. సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే జోషి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్రీలక్ష్మి, తూర్పుగోదావరి జిల్లా ఏపీపీ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్‌వీవీ సుబ్బరాజు, ఎస్‌బీడబ్ల్యూ క్లస్టర్ అధికారులు, కాకినాడ జిల్లా డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్, డాక్టర్ ఎన్ఆర్‌కే అన్వేషణ, కోనసీమ జిల్లా అడిషనల్ ఎస్పీ టీఆర్‌బీటీ ప్రసాద్, అల్లూరి జిల్లా డీఎస్పీ జె.సాయి ప్రకాష్, జిల్లా చైల్డ్, సబ్ కంట్రోల్ ఆఫీసర్, ఉమ్మడి జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కోర్ట్‌ను తప్పుదారి పట్టించిన ఇద్దరికి ఆరు నెలల జైలు

2005 నాటి కేసులో తీర్పు వెల్లడి.. నిందితులు విశాఖపట్నం వాసులు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఏసీబీ కేసులో కోర్టును తప్పుదారి పట్టించిన ఇద్దరు వ్యక్తులకు ఆరునెలల జైలు శిక్ష విధిస్తూ రాజమహేంద్రవరం 3వ అదనపు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి రమ్య చావలి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే.. 2005లో విశాఖపట్నంలోని శాంతినగరానికి చెందిన సింగవరపు శ్రీనివాసరావు, పొడుగు శ్రీనివాస్‌ల ఫిర్యాదు మేరకు కాకినాడ జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ బొల్లా ఈశ్వరరావుపై ఏసీబీ రాజమండ్రి వారు దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణ సమయంలో ఫిర్యాదుదారులు ఇద్దరు తప్పుడు సాక్ష్యం చెప్పడాన్ని కోర్టు గుర్తించింది. ఈ మేరకు ఏసీబీ జడ్జి ఇచ్చిన ఆదేశాలతో ఈ కేసును 3వ అదనపు ఫస్ట్ క్లాస్ కోర్టులో నమోదు చేసి విచారణ జరుపగా నేరం రుజువు కావడంతో సింగవరపు శ్రీనివాసరావు, పొడుగు శ్రీనివాస్‌లకు ఆరు నెలల జైలు శిక్ష, ఐదువేల జరిమాన విధించారు. జరిమాన చెల్లించకపోతే మరో రెండు నెలల పాటు జైలు శిక్ష అనుభవించాలని న్యాయమూర్తి రమ్య చావాలి తీర్పును వెల్లడించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌ను ఏసీబీ డీఎస్పీ ఎం.కిశోర్‌కుమార్ పర్యవేక్షించారు.

కొప్పిగుంటలో అగ్నిప్రమాదం

కాట్రేనికోన, జూలై 15(ఆంధ్రజ్యోతి): కొప్పిగుంటలో మంగళవారం అగ్నిప్రమాదం జరిగింది. కనకదుర్గ ఉత్సవ సందర్భంగా వేసిన తారాజువ్వతో కొబ్బరి చెట్టు అంటుకోవడంతో మంటలు వ్యాపించాయి. స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు.

పేదలకు కొండంత అండగా ప్రభుత్వం



అమలాపురం: భట్నవిల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- పలుచోట్ల 'సుపరిపాలన' కార్యక్రమాలు

ఉప్పలగుప్తం, జూలై 15(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పేదలకు కొండంత అండగా ఉండి, వారి సంక్షేమానికి బాధ్యత తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. మంగళవారం మునిపల్లిలో టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు నిమ్మకాయల సూర్యప్రకాశం అధ్యక్షతన జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆయన ఇంటింటికి వెళ్లి ఏడాది సుపరిపాలనపై అభిప్రాయాలను సేకరించారు. టీడీపీ మండలాధ్యక్షుడు అరిగెల నానాజీ, ఎంపీటీసీ నిమ్మకాయల రాము, కూటమి నాయకులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, బొర్రా ఈశ్వరరావు, నల్లా బాబండి పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

అమలాపురం రూరల్, జూలై 15(ఆంధ్రజ్యోతి): భట్నవిల్లిలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, టీడీపీ మండల అధ్యక్షుడు చొల్లంగి సత్యసాయిబాబా, ప్రధాన కార్యదర్శి వీరేష్‌కుమార్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావులతో కలిసి ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాదిలో సాధించిన ప్రగతి, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు దంతులూరి వాసురాజు, మాడా మాధవి, మాండలీక సుబ్రహ్మణ్యశర్మ, నామాడి తారక్, కటికదల లక్ష్మణస్వామి, కాట్రు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యం

అల్లవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): టీడీపీ కూటమి పాలనలో ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, గుబ్బల రాంప్రసాద్, కడలి వెంకటేశ్వరరావు, బొర్రా ఈశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, నడింపల్లి సుబ్బరాజు, బండిగుప్తాపు సత్తిబాబు, వేగిరాజు వెంకట్రాజు, అల్లు సత్తిబాబు, తోలేటి నానాజీ, ముత్యాల బాబి, ఆకుల లక్ష్మణరావు, రాసూరి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మలికిపురం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే కూటమి లక్ష్యమని టీడీపీ రాజోలు నియోజకవర్గ పరిశీలకుడు చిటికెల రామ్మోహనరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా గుడిమెళ్లంక, మేడిచర్లపాలెంగ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. మంగెన భూదేవి, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, బందెల పద్మ, అడబాల రమాదేవి, గ్రామశాఖ అధ్యక్షుడు కట్టా వెంకటరమణ, అన్నంనీడి పురుషోత్తమరావు, చెల్లించి సత్యనారాయణ, రమాదేవి, దుర్గాదేవి పాల్గొన్నారు.

నియోజకవర్గంలో లోవోల్టేజ్ సమస్య తీరుస్తా

ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



రాజోలులో 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

రాజోలు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ట్రాన్స్‌ఫార్మరు, 33/11 సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. రాజోలు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో రూ.1.14కోట్లతో ఏర్పాటుచేసిన 8ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అమలాపురం డీఈఈ కె.రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. గతంలో నియోజకవర్గంలో లోఓల్టేజ్ సమస్య అధికంగా ఉండేదన్నారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు తాగునీరు ఇవ్వాలంటే విద్యుత్ సరఫరా పూర్తిస్థాయిలో ఉండాలన్నారు. గుడిమూలలో సబ్‌స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గుడిమెళ్లంక, శంకరగుప్తం గ్రామాల్లో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్టు చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, సూరిశెట్టి శ్రీనివాస్, పినిశెట్టి బుజ్జి, సర్పంచ్ రేవు జ్యోతి, ఉపసర్పంచ్ పామర్తి రమణ, అడబాల విజయ్, మటపర్తి లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, మోకా పార్వతి, గుబ్బల కుమార్, పొదలాడ నీటిసంఘం అధ్యక్షుడు ఉలిశెట్టి లక్ష్మణరావు, రావి మురళీ, రాజోలు ఏడీఈ బీవీ కృష్ణరాజు, ఏఈ పి.మనోజ్ఞ, లైన్‌మెన్‌లు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపే ఉప్పునీటి సమస్యకు పరిష్కారం



డ్రెయిన్స్ ఎస్ఈ గోపీనాథ్‌తో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు
- ఎస్ఈతో కలిసి గొరగనమూడి డ్రెయిన్ తవ్వకం పనులకు శ్రీకారం

ఉప్పలగుప్తం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఉప్పలగుప్తం మండలంలో ముంపు, ఉప్పునీటి సమస్యలకు ప్రధాన కారణం ఆక్రమణలేనని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. వర్రలో రెండు వేల ఎకరాల భూమిని ఆక్రమించుకుని చెరువులు తవ్వడంతో ముంపునీరు దిగే మార్గం లేక పంట పొలాలు దెబ్బతింటున్నాయన్నారు. మరో ప్రక్క ఉప్పునీరు పొలాల్లోకి ఎగదన్ని రైతులు పంట నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం కూనవరం వద్ద ఉప్పలగుప్తం నీటి పంపిణీ సంఘం చైర్మన్ దంగేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో గొరగనమూడి డ్రెయిన్ తవ్వకం పనులను ఆయన ప్రారంభించారు. వర్రలో ఆక్రమణల తొలగింపు అనంతరం కూనవరం మేజర్ డ్రెయిన్‌లో ఆటోమేటిక్ షట్టర్ల ఏర్పాటుతో ఉప్పునీటి ప్రవాహాన్ని అరికట్టవచ్చని డ్రెయిన్స్ ఎస్ఈ గోపీనాథ్‌కు వివరించారు. గొరగనమూడి డ్రెయిన్‌ను రూ.66లక్షలతోఆధునికీకరిస్తున్నట్టు డ్రెయిన్స్ ఈఈ కిశోర్‌కుమార్ తెలిపారు. పంటు సహాయంతో డ్రెయిన్‌లో మెరకలు తీస్తామన్నారు. డ్రెయిన్ ఆధునికీకరణకు అవసరమైన మేరకు ఆక్రమణలు తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్లు నల్లా సత్యనారాయణ, బండారు వెంకటేశ్వరరావు, ఆకుల వెంకటరమణ, నీటి పంపిణీ సంఘం మాజీ చైర్మన్ అరిగెల నానాజీ, రైతు నాయకులు చిక్కం పెద్దబ్బులు, చిక్కం భీముడు, చిక్కం వెంకటకృష్ణ, నాగులపల్లి రాజు, అడబాల సత్యనారాయణ, ఆకుల బుజ్జి, గొలకోటి సత్తిరాజు, లంకే భీమరాజు, కూటమి నాయకులుపాల్గొన్నారు.

రేపు హెడ్ పోస్టాఫీస్‌ను ప్రారంభించనున్న కేంద్రమంత్రి

రాజోలు,జూలై15(ఆంధ్రజ్యోతి): స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం సమీపంలో కేంద్ర ప్రభుత్వ నిధులు రూ.2.27కోట్లతో రాజోలు హెడ్‌పోస్టు కార్యాలయం నూతనంగా నిర్మించారు. ఈభవనాన్ని ఈనెల17న కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభిస్తారని రాజోలు హెడ్‌పోస్టుమాస్టర్ జి.శివప్రసాద్ మంగళవారం తెలిపారు. అమలాపురం పోస్టల్ సూపరింటెండెంట్ ఆర్.నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో విశాఖపట్నం రీజనల్ అధికారి ఏడీ సాగర్ నేతృత్వంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి మంత్రులు, ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే హాజరవుతారన్నారు.

సర్పంచ్‌కు ఆహ్వానం లేకపోవడంపై గ్రామస్తుల రచ్చ

ఉప్పలగుప్తం, జూలై 15(ఆంధ్రజ్యోతి): కూనవరంలో గొరగనమూడి డ్రెయిన్ తవ్వకం పనుల ప్రారంభ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్‌ను ఆహ్వానించకపోవడం రచ్చకు దారితీసింది. సర్పంచ్‌ను ఎందుకు పిలవలేదంటూ అధికారులు, నీటి సంఘం చైర్మన్లపై జనసేన నాయకుడు ఆకుల బుజ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్పంచ్ లేకుండా పనులు జరగనిచ్చేది లేదని తెగేసి చెప్పారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు జోక్యం చేసుకుని పనులకు ఆటంకం లేకుండా చూడాలంటూ నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అయితే గ్రామస్తులు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కొబ్బరికాయ కొట్టకుండా యంత్రాలను డ్రెయిన్‌లో దిగనిచ్చేది లేదంటూ భీష్మించారు. అనంతరం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరీ సత్యనారాయణను ఆహ్వానించి కొబ్బరికాయ కొట్టించి పనులు ప్రారంభించారు.

టీడీపీ నాయకుడు అశోక్ పుట్టినరోజు వేడుకలు

ముమ్మిడివరం, జూలై15(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం నగరపంచాయతీ రాజులపాలేనికి చెందిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య జరుపుకున్నారు. ఆయన స్వగృహంలో భారీ కేక్‌ను కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు.

వక్కలంకలో కేంద్ర బృందం పర్యటన



వక్కలంకలో పర్యటిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

అంబాజీపేట, జూలై15(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ మిషన్ ఫేజ్-2లో కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అంబాజీపేట మండలం వక్కలంక గ్రామపంచాయతీలో కేంద్ర బృందం మంగళవారం పర్యటించింది. బృందం ప్రతినిధులు ఎం.ప్రశాంత్, కె.శ్రీనివాసరావు, పి.ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఉన్న దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ప్రముఖ దేవాలయాల్లో ఉన్న సౌకర్యాలు, పాఠశాల, ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. పారిశుధ్యంపై పూర్తి వివరాలను పంచాయతీ కార్యదర్శి తాతాజీని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న మౌలిక వసతులు, పారిశుధ్యం, సంపద కేంద్రం నిర్వహణ వంటి వాటిపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని కేంద్ర బృందం సభ్యులు తెలిపారు. దీని ఆధారంగా ర్యాంకింగ్ అందిస్తారన్నారు. సర్పంచ్ వాసంశెట్టి రేవతిపెదబాబు, ఎంపీటీసీ పిల్లి సత్యవేణి, ఎంఈవో మోకా ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు కెవీవీ సత్యనారాయణ, లక్ష్మీపతి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్‌పై అవగాహన కల్పించాలి

అమలాపురంటౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ యోజన పథకంతో లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ సూచించారు.మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈపథకం ద్వారా సోలార్ రూఫ్‌టాప్‌లను లబ్ధిదారులు ఏర్పాటు చేసుకుంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రూ.78వేలు సబ్సిడీని అందిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వమేఉచితంగాసోలార్ రూఫ్‌టాప్‌లను ఏర్పాటు చేస్తుందన్నారు.ఏపీ ఈపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనర్ జి.అన్నవరం, ఏజెన్సీ ప్రతినిధులు, డీఈఈ కేవీవీ సత్యనారాయణ, టీపీవో రాణిసంయుక్త, ఏఈ కె.వెంకటేష్‌పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢం సారె

ముమ్మిడివరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): అనాతవరంలోని శ్రీముత్యాలమ్మ, మరిడమ్మ అమ్మవార్లకు మంగళవారం సమరసతా సేవా ఫౌండేషన్ మండల మహిళా కన్వీనర్ ఆండాళ్‌దేవి ఆధ్వర్యంలో మహిళావిభాగం, ఆలయ కమిటీ, గ్రామస్తులు ఆషాఢం సారెను సమర్పించారు. అమ్మవారికి పసుపు నీళ్లతో అభిషేకం చేసి ఆడపడుచులందరూ తీసుకువచ్చిన సారెను సమర్పించారు. అమ్మవార్లకు పూజలు జరిపించారు. సమనసతా సేవాఫౌండేషన్ సమితి సభ్యులు తూనిపుంట్ల ప్రతిమ, వేటూరి పుష్ప, యాళ్ల రత్నకుమారి, కేతా రాము, కుడుపూడి మహాలక్ష్మి, కొప్పిశెట్టి నాగకీర్తి పాల్గొన్నారు.

రాష్ట్ర టోర్నమెంట్‌కు కృష్ణకార్తీక్



మలికిపురం, జూలై 15(ఆంధ్ర జ్యోతి): అండర్-15 బాలుర విభాగంలో రాజమహేంద్రవరంలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల షటిల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌ను మోరికి చెందిన ముప్పర్తి కృష్ణకార్తీక్ గెలుపొంది రాష్ట్రస్థాయి టోర్నమెంటుకు అర్హత సాధించాడు. 300మంది క్రీడాకారులు పాల్గొన్న టోర్నమెంటులో కృష్ణకార్తీక్ ప్రథమస్థానంలో నిలిచాడు. కార్తీక్ కాకినాడలో సహస్ర కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. కృష్ణకార్తీక్‌ను ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, శ్రీరామ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు దెందుకూరి రాంబాబురాజు అభినందించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

అమలాపురం టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమాలను విధిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని అమలాపురం పట్టణ సీఐ పి.వీరబాబు సూచించారు. మంగళవారం సావరం బైపాస్ రోడ్డుని శ్రీచైతన్య జూనియర్ కళాశాల ప్రాంతంలో ఆర్ఎస్ఐ ఏసుబాబు ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లు, ప్రైవేటు బస్సు డ్రైవర్లతో సీఐ వీరబాబు మాట్లాడారు. మితిమీరినవేగం ప్రమాదాలకు దారితీస్తుందని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

దశలవారీగా డ్రెయిన్ల ఆధునికీకరణ: ఎస్ఈ గోపీనాథ్

ఉప్పలగుప్తం, జూలై 15(ఆంధ్రజ్యోతి): దశలవారీగా జిల్లాలోని డ్రెయిన్లను ఆధునికీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డ్రెయిన్స్ ఎస్ఈ గోపీనాథ్ తెలిపారు. ఉప్పలగుప్తంలో 600ఎకరాల ఆయకట్టు కలిగిన పాయకరావుకోడు డ్రెయిన్‌ను ఎస్ఈ గోపీనాథ్ పరిశీలించారు. పాయకరావుకోడును ఆనుకుని ఉన్న పొలాల్లో దశాబ్దాలుగా సార్వా సాగు లేదని, గత రెండేళ్లుగా దాళ్వాను కూడా వదులుకున్నారని ఎస్ఈకి జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు వివరించారు. భూమి ఉన్నప్పటికీ సాగు చేసుకోలేక నష్టపోతున్నామని రైతులు ఎస్ఈకి మొరపెట్టుకున్నారు. పాయకరావుకోడు ఆధునికీకరణకు అంచనాలు తయారు చేయవలసిందిగా జేఈ సునీతను ఎస్ఈ ఆదేశించారు. ఉప్పలగుప్తం నీటి పంపిణీ సంఘం చైర్మన్ దంగేటి చిట్టిబాబు, రైతు నాయకులు చిక్కం పెద్దబ్బులు, చిక్కం వెంకటకృష్ణ, నాగులపల్లి రాజు, డ్రెయిన్స్ ఈఈ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరెన్సీ నోట్లపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

మామిడికుదురు, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను కరెన్సీ నోట్లపై ముద్రించేలా రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు పోరాటం చేయాలని కోనసీమ జిల్లా పోరాట సమితిఅధ్యక్షుడు నల్లి శ్రీను డిమాండ్ చేశారు. మామిడికుదురులో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై దాడులు జరుగుతుంటే ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలు మౌనంగా ఉండడం రాజ్యాంగాన్ని అవమానించడమేనన్నారు.

నేడు రాజోలు ఎంపీపీ ఎన్నిక

రాజోలు, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాజోలు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుని స్థానం ఖాళీ ఏర్పడినందున రాష్ట్ర ఎన్నికల కమిషన్ విజయవాడవారి ఆదేశాల మేరకు ఎంపీపీ ఎన్నిక కోసం రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం బుధవారం నిర్వహించున్నామని ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ప్రిసైడింగ్, గెజిటెడ్ అధికారిగా పి.బొజ్జిరాజు వ్యవహరించనున్నారని ఆయన తెలిపారు.

జీవోనెం.5తో దళితుల సంక్షేమ పథకాలు నిర్వీర్యం



ఆందోళన చేస్తున్న దళిత ఐక్యవేదిక సభ్యులు

యానాం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రభుత్వం మార్చి 17న విడుదల చేసిన జీవో నెం.5ను దళితుల సంక్షేమ పథకాలను నిర్వీర్యంచేసే విధంగా ఉందని, తక్షణం రద్దు చేయాలని ఎస్సీ, ఎస్టీ యునైటెడ్ ఫోర్ యానాం సభ్యులు డిమాండ్ చేశారు. యానాంలోని దళిత గ్రామాలకు చెందిన ప్రజలతో ఆందోళన చేశారు. స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ర్యాలీగా యానాం పరిపాలనాధికారి కార్యాలయానికి చేరుకున్నారు.అనంతరం సమావేశంలో నాయకులు పోనుగుమట్ల విష్ణుమూర్తి, గిడ్డి బలరాం, తిరుకోటి నాగేశ్వరరావు, పెండెం సూర్యప్రకాష్, కమిడి విజయ్‌కుమార్, నామాడి అప్పారావు, పోలిమారి సత్యనారాయణ, లంక బంగారం మాట్లాడారు. జీవో నెంబరు5తో దళితుల సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తుందని, తక్షణమే జీవోలోని అంశాలను తొలగించాలని లేనిపక్షంలో ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పరిపాలనాధికారి మునిస్వామికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు బడుగు బలరాం, బోళ్ల జోజీ, రేవు రేవతి, పువ్వల వెంకట్రావు, సబ్బతి లోకేశ్వరరావు, కమిడి భైరవమూర్తి, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రచారం

అంతర్వేది, జూలై 15(ఆంధ్రజ్యోతి): సఖినేటిపల్లిపాలెం ప్రాంత సమీపంలో త్రేత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక మామిడికుదురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భగవద్గీత గ్రంథ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. త్రేత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన జీవాత్మ, ఆత్మ, పరమాత్మల వివరణ తెలుసుకోవడం వల్ల మధ్య ఆత్మ ఆరాధన ధర్మ స్థాపన జరుగుతుందన్నారు. భగవద్గీత ప్రచారంతో కులమతాల అసమానతలు తొలగుతాయన్నారు. కమిటీ అధ్యక్షుడు బండారు సత్యానారయణ, హనుమంతరావు, బ్రహ్మాజీ, సుబ్బారావు, శేషు, వెంకటష్, అన్నపూర్ణ, జాహ్నవి, ధర్మతేజ, జగదీష్, ధర్మతేజ, సత్యవతి పాల్గొన్నారు.

సొసైటీ అధ్యక్షుల ప్రమాణ స్వీకారం



గోడిలంక సొసైటీ అధ్యక్షుడు సురేష్‌రాజును సన్మానిస్తున్న దృశ్యం

అల్లవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): గోడిలంక సహకార సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడిగా రుద్రరాజు సురేష్‌రాజు, అల్లవరం సొసైటీ అధ్యక్షుడిగా కంకిపాటి గోపాలకృష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్.పాండురంగరాజు, కడలి అచ్యుతరామారావు డైరెక్టర్లగా ప్రమాణ స్వీకారం చేశారు. కంకిపాటి గోపాలకృష్ణకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు దుశ్శాలువా కప్పి సత్కరించారు. క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబురాజు, మెట్ల రమణబాబు, గంధం పల్లంరాజు, పెచ్చెట్టి చంద్రమౌళి, వేగిరాజు సుబ్బరాజు, అల్లూరి సత్యనారాయణరాజు, లింగోలు పండు, దాట్ల గోపీరాజు, చిక్కాల గణేష్, బొర్రా ఈశ్వరరావు, కంకిపాటి వీరబాబు తదితరులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యం: ఎమ్మెల్యే దేవ

మలికిపురం, జూలై 15(ఆంధ్రజ్యోతి): రాజోలు నియోజకవర్గంలో అన్నివర్గాల వారికి సముచిత ప్రాధాన్యం ఇస్తానని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. యువపారిశ్రామికవేత్త, సామాజిక సేవకుడు దెందుకూరి రాంబాబురాజు ఆయన అతిథిగృహం వద్ద దేవ పుట్టినరోజును పురస్కరించుకుని అభినందనసభ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను దుశ్శాలువా, పూలమాలలు సత్కరించారు. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సర్పంచ్ దెందుకూరి శ్రీహరిరాజు, ముదునూరి రాంబాబురాజు, జంపన సత్యనారాయణరాజు, వేటుకూరి భాస్కరరాజు, మంగెన నాని, కాకి లక్ష్మణ్, ముప్పర్తి నాని, ముప్పర్తి సత్తిరాజు పాల్గొన్నారు.

విధ్వంసకారులకు వత్తాసు పలకడం వైసీపీ నైజమా?

ఉప్పలగుప్తం, జూలై 15(ఆంధ్రజ్యోతి): సమాజంలో విధ్వంసకారులకు వత్తాసు పలకడం వైసీపీ నైజమా అని దళితుల సమావేశం మాజీ మంత్రి పినిపే విశ్వరూప్‌ను ప్రశ్నించారు. అల్లవరం మండలంలో ఒక వ్యక్తిపై నిందలు మోపి, అతనిపై దాడిచేసి, ఇంటిపై దాడి చేసి, అతడి బైక్‌ను తగలబెట్టిన వారిని అరెస్టు చేయడం చట్ట విరుద్ధమా అని ప్రశ్నించారు. మంగళవారం సాయంత్రం టి.చల్లపల్లిలో జరిగిన సమావేశంలో కోనసీమ దళిత ఐక్యవేదిక నాయకుడు ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ దోషులను అరెస్టు చేసిని సీఐని ఉచలు లెక్కపెట్టిస్తానంటూ మాజీ మంత్రి విశ్వరూప్ వ్యాఖ్యానిండం వైసీపీ రౌడీ రాజకీయానికి అద్దం పడుతోందన్నారు. బూసి బుజ్జిదొర, అయితాబత్తుల వెంకటకృష్ణారావు, కొల్లు పెద్దిరాజు, జనిపెల్ల సత్యనారాయణ, గెడ్డం పల్లయ్య, బుంగ పండు, కె.భగవాన్‌దాస్, బడుగు అర్జునరావు, రొక్కాల సందీప్, సాక సూరిబాబు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాట్రేనికోన, జూలై 15(ఆంధ్రజ్యోతి): పల్లంకుర్రులో కొత్త సబ్‌స్టేషన్ నిర్మాణంలో భాగంగా బుధవారం పల్లంకుర్రు, బలసుతిప్ప, ఏపీటీఎంసీ 11కేవీ ఫీడర్లకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఈఈ కె.రాంబాబు తెలిపారు. ఉదయం 9నుంచి 5గంటల వరకు బలుసుతిప్ప, కొప్పిగుంట, పల్లంకుర్రు, కందికుప్ప, నడవపల్లి, గెద్దనపల్లి, దొంతికుర్రు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఏరియా ఆసుపత్రికి ఐసీయూ పరికరాల అందజేత



ఆసుపత్రికి ఐసీయూ పరికరాలను అందజేస్తున్న సహదేవుడు కుటుంబ సభ్యులు

అమలాపురం టౌన్, జూలై 15(ఆంధ్రజ్యోతి): విశ్రాంత మండల విద్యాశాఖాధికారి పరమట సహదేవుడు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు మంగళవారం అమలాపురం ఏరియా ఆసుపత్రికి ఇన్‌టెన్సివ్ కేర్ యూనిట్ ఎక్విప్‌మెంట్‌ను అందజేశారు. ప్రధానంగా హార్ట్‌రేట్ మోనిటర్, ఆక్సిజన్ సిలిండర్, ఎయిర్‌బెడ్‌తో పాటు వివిధ పరికరాలను ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శంకరరావుకు అందజేశారు. కార్యక్రమంలో పరమట సత్యవతి, కుమార్తెలు విజయశ్రీ, భారతి, శైలజ, నిర్మల, దీప్తి పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్ తనిఖీ

ముమ్మిడివరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం బళ్లగేటు సెంటర్‌లోని అన్నక్యాంటీనును నగరపంచాయతీ కమిషనర్ పి.రవివర్మ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, భోజనాల నాణ్యతను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఈ కె.శ్రీనివాస్, ఆర్ఐ వి.భాస్కరరావు, నగర పంచాయతీ సిబ్బంది ఉన్నారు. అనంతరం బదిలీపై వచ్చిన ఎమినిటి సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వెల్ఫేర్ సెక్రటరీలు ఇద్దరు, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ ఒకరు రాగా వారికి జాయినింగ్ ఆర్డర్లు అందించారు. నగరపంచాయతీ నుంచి ఏడుగురు సెక్రటరీలు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లగా ప్రస్తుతం ఐదుగురు బదిలీపై ఇక్కడికి వచ్చారు.

బాల్యవివాహాల నివారణపై అవగాహన

ముమ్మిడివరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అలెర్ట్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ పరిమళ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బి.నాగార్జున మాట్లాడారు. తొందరగా గర్భాధారణతో ఆరోగ్య సమస్యలు తలెత్తి భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. ఫీల్డు కోఆర్డినేటర్ కె.వెంకటేశ్వరరావు పోక్సో చట్టం గురించి వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలు నివృత్తి చేశారు. పలు విషయాలపై అవగాహన పెంచే కరపత్రాలు పంపిణీ చేశారు. పాఠశాల సిబ్బంది, అలెర్ట్ ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం

అయినవిల్లి, జూలై 15(ఆంధ్రజ్యోతి): ముక్తేశ్వరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెచ్ఎం నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షతన ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అగ్రభాగాన నిలవాలంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ, డిజిటల్ నైపుణ్యాలను యువత కలిగి ఉండాలని, ఆయా కోర్సులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ప్రస్తుతం పీఎంశ్రీ పథకంలో భాగంగా మన పాఠశాలలో ఎలక్ట్రానిక్స్ ఆటోమోటివ్, అగ్రికల్చర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రైనర్లు ఎన్.రాము, వై.వెంకటేష్, ఎల్.కమల, ఉపాధ్యాయులు వై.ఫణికుమార్, జి.సాయిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవాలి

ముమ్మిడివరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ద్వారా సమయం, సొమ్ము వృథా కాదని, మానవ సంబంధాలు మెరుగుపడతాయని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మహ్మద్ రహ్మతుల్లా పేర్కొన్నారు. మీడియేషన్ ఫర్ నేషన్ కార్యక్రమంలో భాగంగా వన్‌కే వాక్ ర్యాలీ నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ రహ్మతుల్లా ఆధ్వర్యంలో ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుంచి కాశివానితూము సెంటర్ వరకు కోర్టు సిబ్బంది, పోలీసులు, పారా లీగల్ వలంటీర్లు బ్యానర్లు చేతబట్టి రహదారి వెంబడి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంపై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు, ఏజీపీ కాశి సిద్ధార్థకుమార్, ముమ్మిడివరం సీఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్ఐ డి.జ్వాలాసాగర్, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు ఇన్వర్టర్ బహూకరణ

ముమ్మిడివరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): కొమానపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ సర్పంచ్ కాశి ఇందిర రూ.30వేలు విలువైన ఇన్వర్టర్‌ను అందించారు. ప్రధానోపాధ్యాయులు వి.శ్రీనివాసరావుకు ఇన్వర్టర్‌ను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ కాశి ఇందిర-రామకృష్ణ దంపతులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్కరించారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

అల్లవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు పోక్సో చట్టం, శక్తి యాప్, సైబర్ నేరాలపై అవగాహన పొందాలని ఎస్ఐ టి.తిరుమలరావు అన్నారు. విద్యార్థినులు హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఉమెన్ ఎస్ఐ పి.గంగాభవానీ అన్నారు. గోడి బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ జి.వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతోన్న ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

ముమ్మిడివరం, జూలై15(ఆంధ్రజ్యోతి): డిమాండ్ల పరిష్కారం కోరుతూ ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. నగర పంచాయతీ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి మూడో రోజుకు చేరుకున్నాయి. మంగళవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నకిలే సూర్యనారాయణ, టీడీపీ నాయకుడు విళ్ల వీరాస్వామినాయుడు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎం.శ్రీనివాసరావు, ఎస్.అరుణకుమార్, వి.వెంకటేశ్వర్లు, ఎస్.అజయ్‌కుమార్, జి.రమేష్, వై.రమణ, ఎ.సత్తిబాబు, వి.ప్రసాద్, ఎస్.రామరాజు, జి.వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, కె.శివ, కె.గోవిందు పాల్గొన్నారు.

ఆధార్ ప్రత్యేక శిబిరాలను వినియోగించుకోండి

కాట్రేనికోన, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఈనెల16 నుంచి 18, 22 నుంచి 25వరకు నిర్వహించే ప్రత్యేక ఆధార్ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కేవీ చలం విజ్ఞప్తి చేశారు. 0-5 వయస్సు చిన్నారులకు బాల ఆధార్, 15ఏళ్లు దాటిన వారికి బయోమెట్రిక్ అప్డేట్ సర్వీస్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈనెల16 నుంచి 24వరకు పల్లంకుర్రు, కాట్రేనికోన, చెయ్యేరు, పెనుమల్లె పంచాయతీల పరిధిలో ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు.



ద్రాక్షారామ ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న స్క్వాడ్ బృందం, రాయవరం మండలం పసలపూడిలో ఎరువుల దుకాణంలో స్టాక్ పరిశీలిస్తున్న తనిఖీ బృందం

ఎరువులకు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

- రాష్ట్రస్థాయి స్క్వాడ్ బృందం అధికారి మధు
- ఎరువుల గోదాముల తనిఖీ

ద్రాక్షారామ, జూలై 15 (ఆంధ్రజ్యోతి): ఎరువులకు కృత్రిమ కొరత సృష్టించినా, దరలు పెంచినా కఠినచర్యలు తీసుకుంటామని రాష్ట్ర స్థాయి స్క్వాడ్ బృందం అధికారి ఎల్.వి.మధు హెచ్చరించారు. మంగళవారం ద్రాక్షారామ ఎరువుల దుకాణంలో స్క్వాడ్ బృందం డీవీవీ సతీష్‌కుమార్ ఇన్‌స్పెక్టర్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎరువుల తనిఖీ అధికారితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా మధు మాట్లాడుతూ ఈ పోవాస్‌లో రైతులు వెలిముద్రలు సక్రమంగా వేయించాలని సూచించారు. తనిఖీలో భాగంగా రికార్డులు, గొడౌన్లలో స్టాకును పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏడీఏ టి.వి.ఆర్.మణిదీప్ పాల్గొన్నారు.

మండపేట: మండపేట మండలం ఇప్పనపాడులోవున్న ఎరువులు గోదాములను రాష్ట్ర వ్యవసాయశాఖ నియమించిన ప్రత్యేక అధికారులు బృందం మంగళవారం తనిఖీలను నిర్వహించింది. ఇప్పనపాడులోవున్న ప్రైవేటు ఎరువులు గోదామును శ్రీకాకుళంనకు చెందిన వ్యవసాయశాఖ ఏడీ మదు, విజిలెన్స్ సీఐ డి.వి.సతీష్‌కుమార్ తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలతోపాటు ఎరువులు అందించటమే ప్రభుత్వ లక్ష్యమని వారు అన్నారు. ఆలమూరు వ్యవసాయాశాఖ ఏడీ కె.వి.ఎస్.రమేష్, మండల వ్యవసాయాధికారి ప్రభాకర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

కె.గంగవరం: డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ స్క్వాడ్ అధికారులు ఎల్.వి. మధు, డీవీవీ సతీష్‌కుమార్‌లు అన్నారు. మంగళవారంవారు మండలంలోని ఎరువుల దుకాణాలను తనిఖీలు చేశారు. రికార్డులు పరిశీలించారు. రామచంద్రపురం వ్యవసాయశాఖ ఇన్‌ఛార్జ్ ఏడీఏ టీవీఆర్ మణిదీప్, కె.గంగవరం ఏవో ఏ.సద్గురుమూర్తి, ఏఈవో ప్రేమ్‌కుమార్, హేమంత్‌లు పాల్గొన్నారు.

రాయవరం: హోల్‌సేల్ డీలర్లు ఎరువులు జిల్లా దాటి సప్లై చేస్తే చర్యలు తప్పవని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం నుంచి నియమించిన తనిఖీ బృందం సభ్యులు ఎల్‌వీ మధు (ఏడీఏ శ్రీకాకుళం), విజిలెన్స్ సీఐ డీవీ సతీష్ హోల్‌సేల్ డీలర్లకు సూచించారు. మంగళవారం రాయవరం మండలం పసలపూడి గ్రామంలో ఉన్న ఎరువులు, పురుగుమందుల హోల్‌సేల్ దుకాణం గొడౌన్‌ను తనిఖీ బృందం తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో రాయవరం వ్యవసాయ అధికారి కేవీఎస్ రమేష్‌బాబు, వ్యవసాయ విస్తరణ అధికారి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి

- ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి

కె.గంగవరం, జూలై15(ఆంధ్రజ్యోతి): మహిళల సంరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలపై బాలికలు అవగాహన కలిగిఉండాలని ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి అన్నారు. మంగళవారం పామర్రు ఉన్నత పాఠశాల ఆటస్థలంలో బాలికలకు ఆమె మహిళా చట్టాలు, శక్తియాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ ఫోక్సో చట్టం, గృహహింస చట్టం, సైబర్ నేరాలు వంటి వాటి గురించి తెలియజేశారు. సోషల్ మీడియాతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. పామర్రు ఎస్.ఐ ఎస్.కె. జానీబాషా మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించి, ఇంటి దగ్గర చిన్న పిల్లలకు చెప్పాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. చంద్రశేఖర్, ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానో పాధ్యాయుడు చుండ్రు వీరవెంకట సత్యనారాయణచౌదరి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

దుకాణాలను తనిఖీ చేసిన ట్రైనీ డీఎస్పీ

మండపేట: మండపేట పట్టణంలో పాఠశాలలకు సమీపంలో వున్న పలు పాన్ షాపులు, దుకాణాలను రామచంద్రపురం పోలీసు సబ్‌డివిజన్ ట్రైనీ డీఎస్పీ ప్రదీప్తి మంగళవారం పట్టణ పోలీసులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలకు 100 మీటర్ల దూరంలో వున్న దుకాణాలలో సిగరెట్లు గుట్కాలు ఖైనీలు వంటివి విక్రయించరాదని వ్యాపారులను హెచ్చరించారు. ఆమె వెంట స్థానిక పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వం పద్ధతి ఎంతో మేలు

- న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్

ఆలమూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఏ కేసులలోనైనా వివాదాలకు వెళ్లకుండా మధ్యవర్తిత్వం ద్వారా కేసులను పరిష్కరించకుంటే ఇరువర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆలమూరు జూనియర్ సివిల్‌కోర్టు న్యాయమూర్తి ఐ.ప్రవీణ్‌కుమార్ సూచించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు మార్గనిర్దేశాలతో ఈనెల 10 నుంచి 16 మీడియేషన్ ఫర్ నేషన్ అనే కార్యక్రమం వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో మంగళవారం ఆలమూరులో ర్యాలీ నిర్వహించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్, క్రిమినల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు వృథా కాదని న్యాయమూర్తి సూచించారు. ఈవిధమైన పరిష్కారం ద్వారా భవిష్యత్‌లో కక్షలు ఉండవన్నారు. ఈ ర్యాలీలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాండ్రేగుల భీమశంకరరావుతోపాటు పలువురు న్యాయవాదులు పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహపూర్వకంగా కేసుల పరిష్కారం

కొత్తపేట: కోర్టులలో కేసులు ఉన్న వారు మధ్యవర్తిత్వం ద్వారా స్నేహపూర్వకంగా కేసులు పరిష్కారం చేసుకోవడం ద్వారా సమయంతోపాటు ధనం ఆదా అవుతుందని కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జి ఏ.సాయికుమారి సూచించారు. మంగళవారం మీడియేషన్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కమ్మిరెడ్డిపాలెం జంక్షన్ నుంచి పాతబస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించి రాజీ చేసుకోవడమే మంచిదనే నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో బార్‌అసోషియేషన్ అధ్యక్షుడు నేతల మోహన్, కార్యదర్శి బండారు రామకృష్ణ, ఏపీపీ కె.వెంకటరెడ్డి, ఏ జీపీ జి.పుల్లయ్యానాయుడు, ఏటీ ప్రభాకరరావు, అల్లు భాస్కరరావు, పి.దొరబాబు, పిఎంకే శర్మ, వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆలమూరు సీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు

- సీహెచ్‌సీ సూపరింటెండెంట్ శివశంకర్

ఆలమూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆలమూరు సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి(సీహెచ్‌సీ)కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎ.శివశంకర్ తెలిపారు. ముఖ్యంగా రక్తపరీక్షల స్థాయి గణనీయంగా పెంచే విధంగా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఆలమూరులో ఆయన మంగళవారం స్థానిక విలేకర్లతో కొద్దిసేపు మాట్లాడారు. వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నారన్నారు. రోగులకు అవసరమైన సదుపాయాలు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రక్తపరీక్షల స్థాయిని మరింత పెంచేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రి వైద్యసిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉంటారన్నారు. త్వరలోనే ఎక్స్‌రే యూనిట్ అందుబాటులోకి వస్తుందన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద రోగులకు శస్త్రచికిత్స సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆసుపత్రి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు వివరించామని డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడితే సమస్యలు ఏమీ ఉండవని డా.శివశంకర్ తెలిపారు.

20న ఆలమూరు ఏఎంసీ ప్రమాణ స్వీకారం

ఆలమూరు,జూలై15(ఆంధ్రజ్యోతి):ఆలమూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం ఈనెల 20న నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఆలమూరు ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా కొత్తపల్లి వెంకటలక్ష్మిని నియమించారు. నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం ఏర్పాట్లుపై కొత్తపేట నియోజకవర్గం జనసేనపార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్‌తోపాటు కూటమి నాయకులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, కొత్తపల్లి నగేష్, గారపాటి శ్రీనివాస్, కేత రాంబాబు, సూరపురెడ్డి సత్య,ఈదల నల్లబాబు, చల్లా బాబీ, రామానుజుల శేషగిరిరావు, డీపీ రావు, చేకూరి కృష్ణంరాజు, రాంబాబు పాల్గొన్నారు.

కూర్మాపురం పీఏసీఎస్ ఛైర్మన్‌గా సూర్యకుమారి బాధ్యతల స్వీకరణ

రాయవరం, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని కూర్మాపురం వట్టికూటి శేషమ్మ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్సీ వీవీవీ చౌదరి(కూర్మాపురం అబ్బు) సతీమణి వట్టికూటి సూర్యకుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సభ్యులుగా గుణ్ణం సత్య జానకి రాంబాబు, కడలి వీర్రాజు ఛైర్మన్‌తో పాటు బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఛైర్మన్ సూర్యకుమారి మాట్లాడుతూ తనకు ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ చౌదరి మాట్లాడుతూ గ్రామంలో రైతులకు అండగా ఉంటూ సహకార సంఘం అభివృద్ధి దిశగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు.

పాఠశాలలకు సైన్సు పరిశోధనా పరికరాల కిట్లు పంపిణీ

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో పరిశోధనాతత్వాన్ని, ఆలోచనలను పెంపొందించేందుకు కె.వి.ఆర్. ఆసుపత్రి యాజమాన్యం పాఠశాలలకు సైన్సు పరిశోధనా పరికరాల కిట్లు పంపిణీని ప్రారంభించినట్లు జిల్లా సైన్సు అధికారి జి.వి.సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం కేవీఆర్ ఆసుపత్రి అధినేత డా.కోట నాగసతీష్‌కుమార్ రూ.5500 విలువైన 59 రకాల శాస్త్రీయ అంశాలు కలిగిన కిట్లు 10 పాఠశాలలకు అందజేశారు. ఈసందర్భంగా కేవీఆర్ సైన్సు టాలెంట్ అవార్డు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ అవార్డు ద్వారా విద్యార్థుల్లో సైన్సుపట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు మరిన్ని కార్యాచరణలు చేపడతామని తెలిపారు. జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ బ్రహ్మానందం, రిసోర్సుపర్సన్లు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం

- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు వేగుళ్ల, బండారు



మసకపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి సుభాష్

కె.గంగవరం, జూలై15(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందించి మేలు చేస్తున్న ప్రభుత్వం మాది అని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం ఆయన మసకపల్లి, భట్లపాలిక గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలకు ఇంటింటికీ వెళ్లి వివరించారు. దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన సీఎం నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నిత్యం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రవ్వా భూషణం, సలాది రమేష్, గెడ్డం శ్రీనివాసు, బన్నీ, శివ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు

మండపేట: రాష్ట్రంలో ఏడాది కూటమిపాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేసిన ఘనత తమదేనని స్థానిక ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణంలో మంగళవారం ఆయన 12, 13, 14, 15 వార్డులో పర్యటించి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాలొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కూటమినేతలతో కలిసి ఆయన ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కరపత్రాలను పంపిణీచేసి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంటపట్టణ మండపేట మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ చుండ్రు శ్రీవరప్రకాష్, వైస్ ఛైర్మన్ పిల్లి గణేశ్వరరావు, కౌన్సిలర్ మలసాని సీతారత్నం, టీడీపీ నేతలు వాదా ప్రసాదరావు, కుక్కల రామారావు పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం

కొత్తపేట: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం మండల పరిధి బిళ్లకుర్రు, వానపల్లి గ్రామాల్లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా అధికారంలోకి వచ్చిన జరిగిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు గురించి గ్రామప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లి భీమారావు, గనిశెట్టి వీరేష్, కోలాబత్తుల సుబ్రహ్మణ్యం, కడలి భీమా, కముజు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.





మండపేట పట్టణంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల, వానపల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లక్ష్మణరావు

ఆలమూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ప్రశాంతంగా జరిగింది. మండల పరిషత్ అధ్యక్షుడు తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో హౌసింగ్ రుణాలు మంజూరుకాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని త్వరితగతిన బిల్లు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని హౌసింగ్ ఏఈ శ్రీనివాస్‌ను పినపళ్ల సర్పంచ్ సంగిత సుభాష్ కోరారు. ఇరిగేషన్ కాలువలపై ఉన్న ఆక్రమణలు తొలగించడానికి సర్పంచ్‌లు ముందుకు వస్తే అన్ని పంట కాలువలు తవ్వకాలు చేపట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని సాగునీటి సంఘాల అధ్యక్షులు మెర్ల గోపాలస్వామి, గారపాటి శ్రీనివాస్ చెప్పారు. పలు ప్రాంతాలలో కాలువలలో తవ్వకాలు చేయడానికి ఆక్రమణలు ప్రతిబంధకంగా మారాయని వారు వివరించారు. ఆలమూరు సీహెచ్‌సీ, చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీలలో వైద్యులు అందుబాటులో ఉన్నందున్న అన్నిరకాల వైద్య సేవలు అందించాలని ముఖ్యంగా రక్తపరీక్షలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు కోరారు. వైద్యసేవలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని వైద్యులు శివశంకర్, సాయికిషోర్ వివరించారు. సమావేశంలో డీసీ ఛైర్మన్ మెర్ల గోపాలస్వామి, ఎంపీడీవో ఎ.రాజు, తహశీల్దార్ ప్రకాష్‌బాబు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ అధికారులకు శిక్షణ

మండపేట, జూలై 15(ఆంధ్రజ్యోతి): మండపేట నియోజక వర్గం మండపేట మండలం, ఆర్బన్‌లకు సంబంధించి నియోజ కవర్గ ఓటరు నమోదు ప్రత్యేకాధికారి డిప్యూటీ కలెక్టర్ పి.కృష్ణమూర్తి సారథ్యంలో మంగళవారం మండపేట మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. దేశరాజధాని న్యూఢిల్లీలో శిక్షణ పొందివచ్చిన ఏడిద సచివాలయ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ నాగం శివ శిక్షణ ఇచ్చారు. ఎన్నికలు విధులు, బాధ్యతలుపై సిబ్బందికి శిక్షణను ఇచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. సహాయ ఓటరు నమోదు అధికారి డిప్యూటీ తహసీల్దార్ మెహర్‌బాబా, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది 64 నుంచి 109 వరకుపోలింగ్‌స్టేషన్ సిబ్బంది హాజరయ్యారు.

17న బీసీ ఐక్యవేదిక సమావేశాన్ని విజయవంతం చేయాలి

ఆత్రేయపురం, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఈనెల 17న జరగనున్న బీసీ ఐక్యవేదిక సమావేశానికి బీసీలంతా తరలిరావాలని మట్టా వీరబాబుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్రేయపురం మండలంలోని బీసీ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈనెల 17 గురువారం రావులపాలెం సీఆర్సీలో బీసీల ఆత్మీయ ఐక్య సమావేశం నిర్వహిస్తున్నామని ముఖ్యఅతిథిగా బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో గుడేలా నాగేంద్ర, ఐనం నాగరాజు, ఎం.వెంకటేశ్వరరావు, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

వాహనాలకు బహిరంగ వేలం

ఆలమూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆలమూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చేసిన దాడుల నేపథ్యంలో వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను ఈనెల 18న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు తెలిపారు. ఈనెల 18న ఉదయం 11గంటలకు ఆలమూరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు వేలంపాటలో పాల్గొనే వారు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు నకలు, దరఖాస్తుతోపాటు రూ.2వేల రుసుం చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. అధికమొత్తంలో వేలంలో దక్కించుకున్న వారు 18శాతం జీఎస్‌టీ చెల్లించి వాహనం తీసుకెళ్లవలసి ఉంటుందని ఎస్ఐ రాంబాబు వివరించారు.

కాలేజీ భవనాల తొలగింపునకు ఆదేశాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆలమూరు, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ శిథిల భవనాల తొలగింపునకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్‌తో 'ఇలా ఉంటే చదివేదెలా?' అనే శీర్షికతో ఈనెల 14న వచ్చిన కథనంతో స్పందించిన అధికారులు ఎట్టకేలకు శిథిల భవనాలు తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. 1917లో నిర్మించిన భవనాలలోనే చదువులు సాగుతున్నాయి. ఈభవనాల పరిస్థితి బాగా లేకపోవడంతో విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం ఆర్ అండ్‌బీ అధికారులు గతంలో ఇచ్చిన నివేదిక ప్రకారమే మళ్లీ తనిఖీలు నిర్వహించి భవనాలను తక్షణం తొలగించాలని సూచించడంతో కలెక్టర్ ఈఆదేశాలు జారీ చేశారు. కాలేజీకి ఉన్న నాలుగు తరగతి గదులతోపాటు అదే భవనంపై మరో నాలుగు కొత్తగా నిర్మించడానికి నిధులు మంజూరు చేయడానికి, కాలేజీచుట్టూ రక్షణ గోడ నిర్మించడానికి నిధులు మంజూరుకు కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ సురేష్‌రెడ్డి తెలిపారు.

డ్రై డే - ఫ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా మలేరియా అధికారి వెంకటేశ్వరరావు

కపిలేశ్వరపురం, జూలై 15 (ఆంధ్రజ్యోతి): డ్రై డే - ఫ్రైడే ప్రజలకు అవగాహన కల్పించాలని, దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అనే నినాదంతో లక్ష్యసాధనలో భాగంగా డ్రై డే, ఫ్రైడే ఉండాలని జిల్లా మలేరియా అధికారి ఎన్.వెంకటేశ్వరరావు అంగర పీహెచ్‌సీ వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రమైన కపిలేశ్వరపురంశివారు సత్యనారాయణపురంలో ఇటీవల మలేరియా సోకిన పాజిటివ్ కేసు గృహాన్ని ఆయన సందర్శించి కేసు ఆరోగ్య పరిస్థితిని, అందించిన వైద్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీ సిబ్బంది ద్వారా జరిగిన కాంటాక్ట్ సర్వేలెన్సు, ఫీవర్ సర్వేలెన్సు, ఏఎల్‌వో ఆపరేషన్స్, ఇండోర్ స్ప్రేయింగ్ పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలలో ఉన్న వలసలను గుర్తించి అందుకు అనుగుణంగా సర్వేలెన్స్ చేపట్టడం, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం, తదితర అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో మండపేట, రావులపాలెం, సబ్‌యూనిట్ ఆఫీసర్లు బిషప్, వెంకటేశ్వరరావు, అంగర పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రామారావు, హెల్త్ సూపర్‌వైజర్ నానిబాబు, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, శిరోమణి, సుశీలదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తయారైన వర్మీని రైతులకు అమ్మాలి : డీఎల్‌డీవో

కపిలేశ్వరపురం, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : చెత్త నుంచి సంపద కేంద్రాల ద్వారా తయారైన వర్మీని కేజీ రూ.10కు రైతులకు అమ్మేలా అగ్రికల్చర్ అసిస్టెంట్లతో అవగాహన కల్పించాలని డీఎల్‌డీవో, మండల ప్రత్యేకాధికారి వి. విజయలక్ష్మి గ్రామకార్యదర్శి ఆర్. మోహన్‌కు సూచనలు చేశారు. మంగళవారం మండలంలోని అంగరలో ఆమె ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, కార్యదర్శి మోహన్‌లతో కలిసి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాన్ని, ఎస్‌డబ్ల్యూపీసీల పనీతీరును పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. గ్రామపంచాయతీలో ఐవీఆర్ కాల్స్ ద్వారా శానిటేషన్ ప్రజాసేకరణ 95 శాతం వచ్చినందుకుగాను కార్యదర్శి మోహన్‌ను ఆమె అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై15(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.12.93లక్షల చెక్కులను మంగళవారం మంత్రి సుభాష్ అందజేశారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సుభాష్ బాధితులకు అందజేశారు. మొహమ్మద్ రఫీకుద్దీన్, మేకా రేవంత్ శ్రీసాయి, కడలి భాస్కరరావు, పాట్నీడి నాగదుర్గామహేష్, చిక్కాల స్వామి, పాలూరి వీరవెంకట సత్యపవన్‌కుమార్, రేగులబంద అప్పారావు, కడలి దుర్గాప్రసాద్, కాలా సత్తిబాబు, రెడ్డి శ్రీవెంకట శ్రీరాజేంద్రప్రసాద్, బొంతు దుర్గా అనూషలకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు ప్రయోజనం

కొత్తపేట, జూలై 15(ఆంధ్రజ్యోతి): ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టిసారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. మండల పరిధి వానపల్లిలో సర్వేసాయి ఇడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జిల్లా ఉద్యానశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ తోటల విస్తరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని మాట్లాడుతూ దేశంలో వంటనూనెల వినియోగం పెరగడంతో విదేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయిల్‌పామ్ ప్రోత్సాహకానికి చర్యలు చేపట్టిందన్నారు. ఈ సాగుతో రైతులకు ఆర్థికంగా మేలు జరగడంతో పాటు ప్రభుత్వం నుంచి ఎకరాకు రూ.50వేలు రాయితీ లభిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బీవీ రమణ, కేజీ ప్రభాకరరావు, వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, జి.కోటేశ్వరరావు, టి.వీరభద్రరావు, వీవీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

యంగ్‌మైండ్స్ ఉపాధ్యాయ అవార్డుకు వెంకటేశ్వరరావు ఎంపిక

కె.గంగవరం, జూలై15(ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వచ్ఛంద సంస్థ యంగ్‌మైండ్స్ తమ మొదటి వార్షికోత్సవం పురస్కరించుకుని ఆదర్శ ఉపాధ్యాయ అవార్డును ప్రకటించింది. గత 15 సంవత్సరాలుగా తన బోధన తరగతుల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులకు బోధనచేస్తున్న కె.గంగవరం ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పొడగట్లపల్లి వెంకటేశ్వరరావును ఎంపిక చేశారు. ఈనెల 20న కాకినాడలో జరిగే కార్యక్ర మంలో అవార్డు ప్రధానం చేయనున్నారు. అవార్డుకు ఎంపికైన వెంకటేశ్వరరావును పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు పితాని శ్రీనివాస్, వి. శ్రీధర్, ఏడుకొండలు, రామలక్ష్మి పాల్గొన్నారు.



వెంకటేశ్వరరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయుల బృందం

అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీ సీజ్

కపిలేశ్వరపురం, జూలై 15 (ఆంధ్రజ్యోతి) : కపిలేశ్వరపురం మండలం నారాయణలంక గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం... నారాయణలంకలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్న లారీని కేదార్లంక, కపిలేశ్వరపురం గ్రామరెవెన్యూ అధికారులు టి. వెంకటేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ, అంగర ఏఎస్ఐ ఆర్. సత్యనారాయణ పట్టుకుని సీజ్‌చేసి అంగర పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు.

మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడిగా ఇబ్రహీం ఎన్నిక



మండపేట, జూలై 15 (ఆంధ్రజ్యోతి): మండపేట మున్సిపల్ కౌన్సిల్‌లో కోఆప్షన్ సభ్యుడి ఎన్నికలో టీడీపీ నుంచి మాత్రమే కోఆప్షన్ సభ్యుడిగా నామినేషన్ వేయటంతో ఆ పదవి టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్ షేక్ ఇబ్రహీంను వరించింది. వైసీపీకి సంఖ్యా బలం ఉన్నప్పటికీ ఎవరూ ముందుకు వచ్చి నామినేషన్ వేయలేదు. దాంతో కోఆప్షన్ సభ్యుడు ఎన్నిక లాంఛనమైంది. మొత్తంమీద కోఆప్షన్‌పదవి ఏకగ్రీవమై టీడీపీ ఖాతాలోకి చేరింది. మొత్తం మీద ఎమ్మెల్యే వేగుళ్ల రాజకీయ చతురత కారణంగా కౌన్సిల్‌లో టీడీపీ బలం పెరగటతోపాటు కౌన్సిల్‌లో టీడీపీ ప్రతిపక్షం నుంచి అధికారంలోకి వచ్చేంతబలం చేకూరింది.